02-10Pg1fCA:Layout 1 02/10/23 1:14 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

లండన్ నుంచి భారత్‌కు ఛత్రపతి 'పులి పంజా'

ఇంద్రకీలాద్రిపై 15 నుండి దసరా మహోత్సవాలు

epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం fb.com/vaartha
PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 243, పేజీలు : 08+4 వెల : 6.50

# లాభాల బాటలోకి రైతులు



## వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరలు

### బహుళ ప్రయోజన కేంద్రాలుగా ఆర్‌బికెలు

### అందుబాటులోకి ఆక్వా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లు, ఇ-మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్‌లు: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయంలో పెట్టే పెట్టుబడి లాభాలను అందిస్తోందనే నమ్మకాన్ని రైతులకు కలిగిస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతు తన వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరను కలిస్తున్నామన్నారు. అవసరమైతే ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేస్తోందన్నారు. మార్కెటింగ్ వ్యవస్ధలో ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పులు సత్ఫలితాలను అందిస్తున్నాయన్నారు. వ్యవసాయం మన రా ష్ట్ర పురోగతి కీలకమని సీఎం జగన్ పునరుద్ఘాటించారు. అంతటి ప్రాధాన్యత ఉన్న వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్ధాయిలో ప్రయోజనం కల్పిస్తోందన్నారు. వ్యవసాయరంగాభివృద్ధికి సంబంధించి ఆయన సంబంధిత శాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రైతుభరోసా కేంద్రాల నుంచి వ్యవసాయ రంగంలో అభ్యున్నతి ఆరంభం కావాలన్నారు. రైతులు అత్యంత ప్రయాస పడి సాధించే అధిక వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉండాలన్నారు. రైతులకు సరైన ధర వచ్చే విధంగా అధికారులు నిరంతరం అ ప్రమత్తంగా ఉండాలన్నారు. ఏయే పంటలకు ఎంఎస్‌పీ లభించడం లేదో సమాచారం యాప్ ద్వారా వస్తోందని వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. రైతులకు అందుతున్న కనీస మద్దతు ధరలు, కొనుగోళ్ళపై ప్రతి రోజు సమీక్ష చేయాలన్నారు. సీఎం యాప్ ద్వారా అందుతున్న డేటాపై డిస్కస్ చేయాలన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మనం రైతు భరోసా కేంద్రాల అభివృద్ధికి రూ.9093 కోట్లు ఖర్చు చేస్తున్నందున ఆ పరిధిలో నిర్మిస్తున్న గిడ్డం గులు, శీతలగిడ్డంగులు ఏర్పాటు కావాలన్నారు. అందుబాటులో ఉంచుతున్న వ్యవసాయ యంత్రపరికరాలు, ప్రోక్యూర్‌మెంటు సెంటర్లు, బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు, ఆక్వా బజారు, ఫ్రీసాసింగ్ ప్లాంట్లు, ప్రాసెసింగ్ ప్లాంట్లు, ఈ- మార్కెటింగ్ ప్లాట్‌ఫాంలతో బహుళ ప్రయోజనకరంగా రూపొందాలన్నారు. రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజనకర కేంద్రాలుగా రూపొందించే దిశలో కార్యచరణ ప్రణాళిక రూపకల్పన జరగాలన్నారు. పై అన్ని రకాల పనులన్ని కూడా ఏక కాలంలో మందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు. అధికారులు క్షేత్రస్ధాయిలో పనుల పురోగతి ప్రస్ఫుష్టంగా కన్పించాలన్నారు. గ్రామాల్లో ఫ్రీ పాసెసింగ్ యూనిట్లు ముఖ్యమన్నారు. గిడ్డంగులుతో సహా ఈ యూనిట్లు యుద్ధప్రతిపాధికన ఏర్పాటు కావాలన్నారు. ఇదే సందర్భంలో పేమెంటు గేట్‌వే సెక్యూరిటీ అత్యంత

≫2

# మేం పాండవులం, గెలుపు మాదే

### ఎన్నికల కురుక్షేత్రంలో జగన్‌ను ఎదుర్కోవడానికి ఎంతో శక్తి కావాలి

### డబ్బు, పదవులపై ఆశలేదు, 20 యేళ్లు రాజకీయాల్లో ఉంటా

### నాలుగో విడత వారాహియాత్రలో జనసేన అధినేత పవన్

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలోకి టీడీపీ.జెఎస్పీ ప్రభుత్వం వచ్చి తీరుతుందని, జగన్ ప్రభుత్వానికి ఇక కాలం చెల్లిందని జనసేనపార్టీ అధినేత పవన్ కల్యాణ్ జోస్యం చెప్పారు. జగన్ అరాచకాలు హద్దులు మీరి సాగుతున్నాయని, తాము అధికారంలోకి రాగానే వాటికి తగిన రీతిలో బదులిస్తామన్నారు. కురుక్షేత్రంలో తాము పాండవులమన్నారు. జగన్ వర్గం కౌరవులన్నారు. సరైన వ్యక్తులనే గెలిపించుకోకుంటే ఒక తరం నష్టపోతుందన్నారు. జగన్ ఓటమి ఖాయం, తాము అధికారంలో రావడాన్ని ఎవ్వరు ఆపలేమన్నారు. కృష్ణా జిల్లా అవనిగడ్డ నుంచి పవన్ కల్యాణ్ తన నాలుగవ విడుత వారాహి యాత్రను ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఏపీ సీఎం జగన్‌ను కేంద్రీకరించి తీవ్ర ఆరోపణలు చేసారు. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేసారు. జగన్ ప్రభుత్వం చెప్పే అభివృద్ధి ఎక్కడా? అని ప్రశ్నించారు. ఆయన అద్భుత రీతిలో పాలన సాగిస్తే తనకు రోడ్లపైకి వచ్చే అవసరం లేదన్నారు. జగన్ రూ.వేల కోట్లు అవినీతి చేసినట్లు రుజువైందన్నారు. ఈ దేశ ప్రధానికి జగన్ గురించి తెలియదా? అన్నారు. సమాఖ్య స్ఫూర్తి కోసం ఎన్నికైన ప్రభుత్వాన్ని గౌరవించాలి కదా అన్నారు. అధికార మదం

≫2



ఆదివారం అవనిగడ్డలో జరిగిన సభలో పవన్‌కల్యాణ్



ఆదివారం అవనిగడ్డలో జరిగిన వారాహి యాత్రలో పాల్గొన్న అభిమానులు, ప్రజలు

## నేడు చంద్రబాబు, భువనేశ్వరి నిరశన దీక్ష

**విజయవాడ,అక్టోబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ తన ఆందోళను ఉధృత్తం చేస్తోంది. స్కిల్ స్కామ్‌లో నిందితునిగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజమండ్రి కేంద్రకారాగారంలో రిమాండ్‌లో ఉన్నారు. ఆయన సతీమణి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నారు. తన అరెస్ట్‌కు నిరశనగా చం దబాబు జైలులోను, భవనేశ్వరి రాజమండ్రిలోగాని, విజయవాడలోగాని అక్టోబరు2న నిరశన దీక్షచేపట్టనున్నారు.

≫2

# 'సుప్రీం'లో రేపు చంద్రబాబు కేసు విచారణ

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్షనేత, స్కిల్‌స్కామ్‌లో అభియోగాలను ఎదుర్కొంటున్న చంద్రబాబు క్వాష్ పిటిషన్ అక్టోబరు3న సుప్రీం కోర్టులో విచారణకు రానున్నది. 3వ తేదీన ఈ కేసును విచారించే ధర్మాసనాన్ని ఖరారు చేసారు. ఇటీవల ఈ కేసు విచారణకు జస్టిస్ భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం అంగీకరించలేదు. దీంతో చంద్రబాబు న్యాయవాది సిద్ధార్ధ లూథ్రా విషయాన్ని సిజెఐ చంద్రచూడ్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఆయన ఈ కేసు మెన్షన్‌కు అంగీకరించి, విచారణను వచ్చే నెల3కు వాయిదా వేసారు. ధర్మాసనాన్ని విచారణకు ముందు ప్రకటిస్తామని తెలిపారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను జస్టిస్ అనిరుద్ బోస్,



జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం విచారించనుంది. 6వ నెంబరు బెంచి(ధర్మాసనం)లో విచారణ జరుగుతుంది. చంద్రబాబు తరపున సిద్ధార్ధ లూథ్రా వాదనలు విన్పిస్తారు. సీఐడీ తరపున ముకుల్‌వాస్నిక్, రంజన్‌లు ఈ కేసును వాదించే అవకాశం ఉంది. చంద్రబాబు కస్టడీ పిటిషన్‌తో సహా తనపై అభియోగాలపై ఆయన సుప్రీం కోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు.

**ఓటుకు నోటు కేసు 4న విచారణ**

తెలంగాణలో ఎంఎల్‌సీ ఎన్నికల్లో అక్కడి శాసనసభలో ఆంగ్లో ఇండియన్ ఎంఎల్‌ఏ స్టీపెన్ సన్‌ను నాటి టీడీపీ నేత రేవంత్‌రెడ్డి ద్వారా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రలోభపెట్టారనే అభియోగాలున్నాయి. ఆ మేరకు వీడియో ట్రోలింగ్‌లోకి వచ్చింది. అందులో రేవంత్‌రెడ్డి సెల్‌లో చంద్రబాబుతో మాట్లాడిం చినట్లుగా ఆడియో ఉంది. ఈ కేసు విచారణ పరిధిలో ఉంది. ఈ క్రమంలో ఈ కేసును సీబిఐకి అప్పగించాలంటూ ఏపీకి చెందిన మంగళ

≫2

# తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు

### పాలమూరు ప్రజాగర్జన సభలో ప్రధాని మోడి, రూ.13500కోట్ల అభివృద్ధి పథకాలు జాతికి అంకితం




**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ మార్పు కోరుకుంటుందని, అవినీతి రహిత పాలన రావాలని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అది బీజేపీ వల్లే సాధ్యం అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం పరిధిలోని అమిస్తాపూర్ వద్ద ఆదివారం నిర్వహించిన పాలమూరు ప్రజాగర్జన సభలో మోడీ ప్రసంగించారు. ముందుగా గవర్నర్ తమిళిసైతో కలిసి రూ.13500కోట్ల విలువైన అభివృద్ధి పథకాలను వర్చువల్ విధానంలో ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో ' నా కుటుంబ సభ్యులారా అంటూ మోడీ ప్రసంగం ప్రారంభించడంతో ప్రజల ఈలలు, హర్షద్వానాలు మోర్మోగాయి. ఈ సందర్భంగా మోడీ ప్రసంగిస్తూ 2014కు ముందు తెలంగాణలో కేవలం 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మిస్తే తొమ్మిదేండ్లలోనే తెలంగాణలో రూ.లక్ష కోట్లతో అదనంగా 2,500కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించామన్నారు. రాణిరుదమ్రదేవి లాంటి వీరవనితలు పుట్టిన గడ్డ ఇది అన్నారు. కొద్ది రోజుల క్రితమే మహిళలకు చట్టసభల్లో నారీ శక్తి బిల్లుతో 33శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు ఆమోదించడంతో వారికి రాజకీయ అవకాశాలు పెరుగుతాయన్నారు. తెలంగాణ సోదరిమణులకు ఢిల్లీలో ఒక సోదరుడున్నాడని, వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తాడన్నారు. ఎలాంటి షూరిటీలు లేకుండా ముద్ర పథకం కింద మహిళలకు రుణాలు మంజూరు చేశామన్నారు. పీఎం ఆవాస్ యోజనా కింద ఇండ్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టామన్నారు. రైతుగాలం ఆరుగాలం కష్టించి పండించే పంటకు కేంద్రం మద్దతు ధర ఇస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు 2014లో రూ.3400కోట్లు గిట్టుబాటు కల్పిస్తే బీజేపీ అధికారంలోని వచ్చాక ఒక్క ఏడాదిలోనే రైతు శ్రేయస్సు రూ.27వేల కోట్ల ఖర్చు చేస్తూ నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల పేరుతో అవినీతి జరగుతుంది. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు ప్రారంభోత్స వాలు జరుగుతాయి కానీ రైతులకు నీళ్ల మాత్రం రావడంలేదన్నారు. రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని, రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొన్నదన్నారు. తెలంగాణలో బీజేపీ లేకున్నా, ఎరువులు, పెట్టుబడి కింద రూ.10వేల కోట్లు కిసాన్ సమ్మాన్ నిధి అందజేశామన్నారు. కరోనాకు ముందు తర్వాత పసుపు ఉత్పత్తి ఎగుమతి రెట్టింపు అయిందన్నారు. అందుకే దీన్నిదృష్టిలో ఉంచుకొని తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని, ఇది తెలంగాణకు ఎంతో మేలు చేస్తుందన్నారు. తెలంగాణ గొప్ప కళలతో కూడుకున్నదని, నైపుణ్యాలకు ప్రత్యేకత, ఇక్కడి ఉత్పత్తులు ప్రపంచంలో పేరుందని ప్రసంశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం హస్తకళలు, చేనేత వారికి గొప్ప ఉత్పత్తులు, ఎగుమతులకు అవకాశం కల్పిస్తామన్నారు. ములుగు జల్లాలో కేంద్ర ఆదివాసీ యూనివర్సిటీ రూ.900కోట్లతో ప్రారంభిస్తామన్నారు. రాష్టం ప్రభుత్వం మాత్రం స్థలం ఇవ్వడంలేదన్నారు. కారు స్టీరింగ్ ఎవరి వద్ద ఉందో తెలుసని మజ్లిస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలన్నారు. తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి, కమిషన్ కోసమే పని చేస్తున్నాయన్నారు. వారి అవస రాల కోసం ఇతరుకుల చిన్న చిన్న పదవులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. రెండు పార్టీలు అధికారం మొత్తం వారి గుప్పెట్లో పెట్టుకుని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా మారి ప్రభుత్వాన్ని నడుపుతున్నాయన్నారు. దోచుకోవడంతప్పా వారికి ఇంకేమీ పట్టదన్నారు. తెలంగాణలో బీజేపీ ఆదరణ పెరుగుతుందని, మోదీ ఇచ్చే గ్యారంటీపై ప్రజలకు నమ్మకం ఉం దని, మోడీ హామీ ఇస్తే నెరవేరుస్తాడన్నారు. పాలమూరు ప్రజల ఉత్సాహం చూస్తేకాంగ్రెస్, టీఆర్ఎస్‌కు నిద్రపట్టదన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న టిడిపి నిరసనలు

### ఎక్కడికక్కడ మొహరించిన పోలీసులు

**అమరావతి, అక్టోబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ పార్టీ శ్రేణులు ఆందోళనలు 19వ రోజు కొనసాగాయి.. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు9ను అన్యాయంగా అరెస్టు చేశారని నినదించారు.. తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలన డిమాండ్ చేశారు. టిడిపి శ్రేణుల నిరసనలను పలుచోట్ల పోలీసులు అడ్డుకున్నారు.. పెనమలూరు నియోజకవరనగం పార్టీ ఇన్‌చార్జి బోడె ప్రసాద్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు.. చంద్రబాబు అరెస్టును నిరస్తూ మాజీ మంత్రి రఘునాధరెడ్డి ఆధ్వరనయంలో పుట్టపర్తి రూరల్ పరిధిలోని నిడిమామిడి నుంచి గంట్లమారెమ్మ వరకు పాదయాత్ర చేపట్టారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నేతృత్వంలో పార్టీ శ్రేణులు రిలేనిరాహారదీక్ష చేపట్టారు. వినూత్నంగా చేతులకు సంకెళ్లు వేసుకుని దీక్షలో పాల్గొ న్నారు. మదనపల్లి నియోజకవర్గంలో దొమ్మలపాటి రమేష్ రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. నల్ల కండువాలతో చేతులకు సంకెళ్లతో నిరసన తెలిపారు. కర్నూలులో న్యాయవాదులు రిలే దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి కెఇ కృష్ణమూర్తి, దేవినేని ఉమామహేశ్వరరావు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. 101 ఘటాలతో పాడేరు మోదకొండమ్మ అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. ఘటాలతో మహిళలు భారీ ఊరేగింపు నిర్వహించారు. విశాఖ గాజువాక జంక్షన్‌లో పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పలమనేరులో టిడిపి ఆధ్వర్యంలో వినూత్న నిరసన నిర్వహించారు.





2-10Pg4F :Layout 1 02/10/23 10:33 PM Page 1



వార్త

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతిశాస్త్రం.

-ఐజక్ గోల్డ్‌బర్గ్

# మాటల్లోనే 'గాంధీయిజం'!

'కరంచంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండేనా' అన్నాడో కవి. నిజమే గాంధీ మహాత్ముడు నేడు ఉండిఉంటే ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యం ఇలా ఏరులై పారి ఉండేదా అని అందరిని వేధిస్తున్న ప్రశ్న. సోమవారం అక్టోబరు రెండున దేశవ్యాప్తంగా గాంధీమహాత్ముని జయంతి జరుపుకుంటారు. ఛోటా నాయకుల నుంచి దేశ నాయకుల వరకు ఢిల్లీ, నుంచి గల్లీ వరకు ఎవరి స్థాయిలో వారు శ్రద్ధాంజలి ఘటిస్తుంటారు. ఆయన చూపే మార్గంలో నడవాలని దేశ ప్రజలకు పిలుపునిస్తారు. ఢిల్లీ మహాత్ముని సమాధి వద్దకు ప్రధాన మంత్రి, మంత్రులు, మాజీ మంత్రులు, ప్రతిపక్షనేతలు ఒకరేమిటి అందరూ వెళ్లి మహాత్ముని స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటిస్తారు. హైదరాబాద్‌లో బాపూఘాట్‌కు పోయి రాష్ట్ర నాయకులు ఇదే కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తారు. ఆయనే తమకు ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తున్నామని ప్రజలు ఆ మార్గంలోనే నడవాలని పిలుపునిస్తారు. ఈ ఒక్కరోజు మద్యం సేవించమని ప్రతిజ్ఞ చేసే నేతలు కూడా లేకపోలేదు. దీన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తూనే ఉన్నాం. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా ఒకటి, రెండు రాష్ట్రాలు తప్ప మద్యం విషయంలో మహాత్ముడు ఏం చెప్పాడు, ఏం చేస్తున్నారు? విధానాలు ఎలా రూపొందిస్తున్నారు? ఎలా అమలు చేస్తున్నారో ఒక్కసారి మననం చేసుకుంటే మన నేతల మనసులకే తెలుస్తుంది వాస్తవాలు ఏమిటో. నిజానికి మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం మద్యనిషేధం.ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిందేకాదు ఇతర పార్టీలు కూడా మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేదే సిద్ధాంతం, నినాదం. ప్రధానంగా అఖిలభారత కాంగ్రెస్ సమావేశంలో ఆమేరకు ఎన్నో తీర్మానాలు కూడా చేశారు. మద్యానికి బానిసలై, అనారోగ్యంపాలై కుటుంబాలు కుటుంబాలే రోడ్డునపడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుండి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఉన్న ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో దీన్ని అమలు చేశారు. ముఖ్యంగా మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాల గురించి ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరోకపక్క అక్రమంగా మద్యం తయారుచేసేవారిపై ఉక్కుపాదం మోపడంలో ఆనాటి పాలకులు సమర్థవంతంగా వ్యవహరించారు. అప్పట్లో తాగుబోతులు అంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండకపోయేవి. ఎక్కడో రహస్యంగా మద్యం సేవించాలనున్నా, తాగి పదిమందిలోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగు బోతులు అంటే ప్రజల్లో ఒకరకమైన హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు. తాగుబోతులైన యువకులకు పెండ్లి కావడం కూడా కష్టతరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయంటే ఆనాటి స్వచ్ఛంద సంస్థలు, పాలకులు, రాజకీయ పార్టీలు ఎంత త్రికరణశుద్ధిగా పనిచేశారో అర్థం చేసుకోవచ్చు. కానీ మారిన పరిస్థితులు, కలుషితమైన రాజకీయాలు 1960 ప్రాంతంలో నిషేధాన్ని అమలు చేయడం కష్టతరంగా మారింది. మద్య నిషేధం వల్ల ఎంతో ఆదాయం కోల్పోతున్నామనే వాదనను లేవదీశారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం వల్ల ఆదాయం అప్పట్లోనే యాభైకోట్ల రూపాయలకుపైగా ఉండడం, ఒకే రాష్ట్రంలో ఒకదగ్గర నిషేధం, మరొకచోట నిషేధం లేకపోవడం వంటి కారణాలు ఎన్నో తర్జనభర్జనల అనంతరం 1969 ప్రాంతంలో నిషేధానికి స్వస్తిపలికారు. దీంతో ఆనాడు రాష్ట్రప్రభుత్వం మద్యం ద్వారా వంద కోట్లకుపైగా ఆదాయాన్ని పెంచుకోగలిగింది. ఇక అంచెలం చెలుగా పెరుగుతూ ఇప్పుడు వేలాది కోట్లకు చేరుకున్నది. అన్నింటికంటే సులభ ఆదాయమార్గంగా పరిణమించింది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోయింది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచిపనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా సారా, మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఒకదశలో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి మద్యం సిండికేట్లు పెరిగిపోయాయి. ఆ తర్వాత నెల్లూరు జిల్లాలో 1990లో బాధిత కుటుంబాలకు చెందిన మహిళలు ఉద్యమించడం వీరికితోడు కొందరు అధికారులు ఆనాడు కీలకబాధ్యతల్లో ఉన్న గవర్నర్ ఆయన సతీమణి లాంటి వారు కూడా మద్యానికి వ్యతిరేకంగా గళంవిప్పారు. తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డి 1994ఏప్రిల్ 1 నుండి సారాను నిషేధించి పాక్షికంగా మద్యానికి అనుమతులు ఇచ్చారు. ఆతర్వాత ఎన్నికల నినాదంగా మార్చుకున్న ఎన్టీఆర్ సంపూర్ణ మద్యనిషేధానికి శ్రీకారం చుట్టారు. ఇక దశలవారీగా తగ్గిస్తామని ఆ తర్వాత నేతలు హామీలిచ్చారు. తగ్గించడం అటుంచి దశలవారీగా పెంచుకుంటూపోతూనే ఉన్నారు.మద్యాదాయమే మహాప్రసాదంగా మారిపోయింది. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. పెరుగుతున్నరోడ్డు ప్రమాదాల్లో యేటా వేలాది మంది అసువులు బాస్తున్న విషయం తెలియంది కాదు. ఆదాయం పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్న మాట వాస్తవమే. కానీ ఎన్ని కుటుంబాలు ఈ మద్యం రక్కసి కోరల్లో చిక్కుకొని చితికిపోతున్నాయో ఒక్కసారి ఆలోచించాలి.

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్. ఆల్జర్

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### మౌలిక రంగాలపై దృష్టిసారించాలి

దేశ అభివృద్ధికి కీలకమైన మౌలిక రంగాలు క్రమంగా మందగించాయి. ముఖ్యంగా ముడి చమురు, సహజవాయువు, విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడంతో 2023 మే నెలలో 8 కీలక మౌలిక రంగాల వృద్ధిరేటు 4.3 శాతానికి దిగజారింది. 2022 సంవత్సరంలో జూన్ నెలలో ఇవి 19.3 శాతం వృద్ధి కనపరిచాయి. 2023మే నెలలో కూడా వృద్ధిరేటు 4.3 శాతానికి మాత్రమే పరిమితమైంది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం మే, ఏప్రిల్ నెలలో, గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే, వృద్ధిరేటు 14.3శాతం నుండి 4.3 శాతానికి పరిమితమైంది. మే నెలలో క్రూడాయిల్ ఉత్పత్తి 1.9 శాతం తగ్గింది.అలాగే విదేశీ నిల్వలు కూడా మళ్లీ కరిగిపోయాయి.

-కె. రామ్ కిశోర్, వరంగల్

### బీటీ రోడ్డు నిర్మించాలి

యాదాద్రి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామం నుంచి నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి (జాతీయ రహదారి-65) వరకు రెండు దశాబ్దాల క్రితం బీటీ రోడ్డు నిర్మించారు. పదేళ్ల క్రితం నుంచి పూర్తిగా ఈ రోడ్డు ధ్వంసమై,కంకర తేలి ప్రయాణాలకు ఇబ్బందిగా మారింది. ఈ దారిలోదాదాపు 8గ్రామాల ప్రజలు హైదరాబాద్, చౌటుప్పల్‌కు వెళ్లడానికి అనుకూల మార్గంగా ఉంది. అంతేకాకుండా చుట్టుపక్కల కర్మాగారాల్లో, జిఎంఆర్ టోల్‌గేట్ పంతంగి వద్ద పనిచేయడానికికార్మికులు ఎంతోమంది వెళ్తుంటారు. ఈ రోడ్డులో ఒకానొక సమయంలో ప్రయాణం చేస్తున్నప్పుడు ద్విచక్ర వాహనదారులు కిందపడి తీవ్రగాయాలైన సందర్భాలూ ఉన్నాయి.రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం గత యేడాది రూ.1.46 కోట్ల నిధులు మంజూరు చేసింది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు అడిగినా సమస్యను తీర్చడం లేదు.

-టి. గణేష్, యాదాద్రిజిల్లా

### ధరలు పెంచడమే అభివృద్ధా?

రైతులు పండించిన పంటలు వడగళ్ల వానతో నష్టం జరిగితే మేమున్నామని ముందుకువచ్చి గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనప్పుడు పప్పు దినుసులు వేరుశనగనూనె మొదలైన నిత్యావసర వస్తువుల ధరలుఎందుకు పెరుగుతున్నాయి. ఉత్పత్తి తగ్గి దిగుబడి లేకుండాపోయినప్పుడే వాటికి ధరలు పెరుగుతాయి. అటువంటి సమయంలో అవసరమైన నిత్యావసర పంటలను ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహించడం లేదు. అభివృద్ధి పేర ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడమే తెలుసు.

-జి.అశోక్, నల్గొండ జిల్లా

### ప్రశ్నించడం నేర్చుకోవాలి

అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నవారిని చూస్తూ నోరు మెదపని వారివల్లే ఈ సమాజానికి ఎక్కువ ప్రమాదం. దీనివల్ల అసలు ఏమి జరుగుతోందని ప్రజలు కళ్లు తెరిచేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. తెలివైనవాళ్లు మౌనం వహిస్తే తమ స్వలాభం చూసుకొనే మూర్ఖులు బయలుదేరుతారు. ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరం. పదవిని అడ్డుపెట్టుకొని తన సంపాదనను పెంచుకోవడానికి అడ్డదారులు తొక్కుతూ, ఎదుటివారిని చిన్న చూపుచూస్తారు. వాళ్లు మంచివాళ్లమని చెప్పుకోవడం కోసం ఎదుటివారిని చెడ్డవానిగా చూపించడానికైనా వెనకాడరు.అందుకే ప్రశ్నించేచోట ప్రశ్నించకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రశ్నించడం మన బాధ్యత అని తెలుసుకొని అక్రమార్కులను గుడ్డిగా నమ్మడం మానుకోవాలి. ఏదిఏమైనా ఒకటి మాత్రం నిజం. కొందరిని కొన్నిసార్లు మాత్రమే మోసం చేయగలరు. కానీ అందరిన్నీ అన్నిసార్లు మోసం చేయలేరని అవినీతిపరులు తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### యువతకు అవకాశం ఇవ్వాలి

ఇటీవల కాలంలో కొంతమంది రాజకీయ నాయకులు ఎప్పుడూ తామెగెలిచి దేశాన్ని,రాష్ట్రాలని పాలించాలనుకోవడం అవివేకం. ఎందుకంటే పూర్వకాలంలో మనదేశాన్ని చక్రవర్తులు, రాజులు పాలించారు.శ్రీరామచంద్రుడు రామరాజ్యాన్నిస్థాపించాడు. కానీ ఆయన శాశ్వతంగా ఏలలేదే! అలాగే ధర్మరాజు పాలించాడు ఆయన శాశ్వతంగా పాలించలేదు.ఎంతో మంది రాజులు పాలించారు. ఆ తరువాత ముస్లింరాజులు పాలించారు. వారు శాశ్వతంగా లేరు. ఆ తరువాత బ్రిటిష్ వారి పరిపాలన వచ్చింది. స్వాతంత్ర్యపోరాటం నడిపి మన వాళ్ల ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకున్నారు. స్వాతంత్ర్య కాలం నుంచి ఎంతో మంది ప్రధానులు మనదేశాన్ని పాలించారు. కొత్తనీరు వచ్చి పాతనీరు పోతుంది. అలాగే దేశంలో, రాష్ట్రంలో నాయకత్వ మార్పు సహజమే.

-ఎస్.రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేట జిల్లా

### వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులు ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగి ఉంటుంది. ఈభూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గాంధీజీ మార్గం ఆచరణీయం


**మనదేశం అన్ని రంగాల్లో చిన్నదేశాల కన్నా వెనుకబడిపోతుంది. ఎందరో సమరయోధుల బలిదానాలతో ఒనగూడిన స్వాతంత్ర్య ఫలాలను విశాల ప్రజానీకానికి చేరవేయడంలో, వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. గాంధీజీ కలలు గన్న స్వతంత్ర్యం కేవలం రాజకీయమైనది కాదు. కొత్త భావాలతో సరికొత్త సమసమాజాన్ని సృష్టించాలనుకున్నాడు.ఆ మహనీయుడి ఆత్మవిశ్వాసంతో కూడిన శాంతిమార్గంలో ఈ జగత్తును పూర్ణత్వం వైపు నడిపించాలన్న సందేశస్ఫూర్తితో నేటిపార్టీలు పాలనావిధానా లు అమలుచేస్తూ,శాంతిసౌభాగ్యాలతో కూడిన సమసమాజంస్థాపిం చినప్పుడే వారికినిజమైన నివాళులు అర్పించినవారవుతారు.**



మేకిరి దామోదర్

ప్రపంచాన్ని అత్యంత ప్రభావితం చేసే పేరు ప్రఖ్యాతులు ఆర్జించాడు మహాత్మా గాంధీ. ఇదంతా అధికారంతోనో, ఆస్తిపాస్తులతోనో కాదు. కేవలం తాను నమ్మిన సత్యం, అహింస, సహాయ నిరాకరణ, శాంతిమార్గం ద్వారా భారతదేశానికి బ్రిటిష్ వలసవాదుల నుంచి విముక్తి కల్పించి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు సాధించి పెట్టిన మహనీయుడు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబరు 2న గుజరాత్‌లోని పోరుబందర్లో జన్మించారు. వీరి తల్లిదండ్రులు కరంచంద్ గాంధీ, పుత్లీబాయ్. గాంధీజీ భార్య కస్తూరిబా. 'నాలో ఏదన్నా పవిత్రత ఉందంటే దానికి కారణం మా అమ్మనే' అన్నాడు గాంధీ. ప్రేమ నిస్వార్థం, త్యాగం వంటి సుగుణాలను గాంధీజీ తన తల్లి నుండి పుణికి పుచ్చుకున్నాడు. వీరు బాల్యంలో రెండు నాటకాలు చూసినందువల్ల వాటి గాఢమైన ప్రభావం వీరిపై పడింది. వృద్ధులైన తల్లిదండ్రులను కావడిలో మోసిన శ్రవణుని భక్తి, సత్యాన్ని రక్షించేందుకు హరిశ్చంద్రుడు పడిన ఎన్నోకష్టాలు గాంధీజీ సున్నితమైన మనసును ప్రభావితం చేశాయి. ప్రాథమిక, మాధ్యమిక విద్యలో గాంధీజీ సాధారణ విద్యార్థి. వీరిలో విశేష గుణాలేమీ లేవు. 13వ యేటనే వీరికి బాల్య వివాహం కస్తూరిబాతో జరిగింది. ఆ తర్వాత చాలా సంపన్న కుటుంబాల పిల్లల్లాగా గాంధీజీ ఇంగ్లాండ్ వెళ్లి బారిష్టర్ చదివినారు. రెండు దశాబ్దాలకుపైగా అక్కడే ఉండిపోయారు. ఓ కంపెనీలో లాయర్ ఉద్యోగం కోసం దక్షిణాఫ్రికాకు వెళ్లాడు. అక్కడి ప్రవాస భారతీయుల హక్కుల కోసం, జాతి వివక్షపై పోరాడినాడు. స్వయంగా వర్ణ వివక్షను ఎదుర్కొని రైలుబోగి నుండి నెట్టి వేయబడిన గాంధీని స్వదేశానికి గోఖలే రప్పించారు.ఆ అవమాన భారం జాతీయ ఉద్యమస్ఫూర్తిని రగిల్చినది. భారత జాతి వీరికి ఘనస్వాగతం పలికింది. దాదాభాయి నౌరోజీ, గోపాలకృష్ణ గోఖలే, తిలక్ తదితరులు గాంధీ కన్నా వయసులో పెద్దవారు. వీరు తమదైన శైలిలో పరాయి పాలనపై స్వతంత్ర ఉద్యమాన్ని నడుపుతున్నారు. అయినా ఉద్యమ సారథ్యం గాంధీకి అప్పగించారు. నెహ్రూ, పటేల్, సరోజినీ, సుభాష్, భగత్, మౌలానా, అంబేద్కర్, లాల్‌బహదూర్ శాస్త్రి తదితరులు ఈయన కన్నచిన్నవారు. ఉద్యమాలలో అతివాద, మితవాద ధోరణుల భిన్న భావజాలలను, రెండు తరాలను కలుపుకొనిపోయే మార్గ నిర్దేశకత్వంతో తనవైపునకు తిప్పుకొని ఆత్మ విశ్వాసంతో తను నమ్మిన సిద్ధాంతాలతో గాంధీజీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినారు. బానిసత్వాన్ని నిరసిస్తూ దేశమంతా పర్యటించి ప్రజల కష్టాలను చూసి చలించిపోయారు.తిండి, బట్ట, గూడు లేని తీరుకు చలించి అర్ధనగ్నంగా వస్త్రాలను ధరించాడు. అహింసనే ఆయుధంగా ఎంచుకొని స్వతంత్ర పోరాటాన్ని సాగించారు. దేశభక్తి జీవితం కంటే గొప్పది మానవత్వం, దేశభక్తి కంటే గొప్పదని భావించి మానవతా వాదంతో ముందుకు సాగినారు.

చంపారన్‌లో రైతులకు అండగా నిలిచి రైతు బాంధవుడుగా విజయం సాధించారు. మనిషి ప్రాథమిక అవసరాలు అయిన తిండి, గూడు, గుడ్డ లేకుండా ప్రజలను బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నడిపించడం సాధ్యంకాదని గ్రహించాడు. స్పష్టత, వనరులను సమకూర్చుకొని స్వపక్షంతోపాటు ప్రత్యర్థుల బలాబలాలు బేరీజు వేసుకుని వాస్తవ దృక్కోణంతో క్షేత్రస్థాయి నుంచి స్వాతంత్ర్యఉద్యమాన్ని సత్యం, అహింస పునాదులపై నిర్మించుకుంటూ ముందుకు సాగినారు. సత్యాగ్రహ ఆయుధంతో రౌలత్ చట్టంపై పోరాడి భారత జాతిని కార్యోన్ముఖులను చేసిన ధీశాలి. ఉప్పుపై పన్నుతో నిప్పులు చెరిగిన మహాత్ముడు దండియాత్రకు పూనుకున్నాడు.



నేడు మహాత్మాగాంధీ జయంతి

గాంధీ అడుగులో అడుగులు కలిపి దేశం మొత్తం 24 రోజుల పాటు సాగించిన పోరాటయాత్రను ప్రపంచ వ్యాప్తంగా 1350 పత్రికలు ప్రచురించాయి. ఈ సత్యాగ్రహాన్ని ప్రజలహక్కు సాధనకు ఒక మైలురాయిగా అభివర్ణిస్తూ ఆ పత్రికలు కీర్తించాయి. ప్రపంచం మొత్తం దృష్టిపడేలా ఈ సత్యాగ్రహం పనిచేసింది. దేశ ప్రజలందరిని స్వాతంత్ర్య పోరాటంలోకి నడిపించాడు.క్విట్ఇండియా అంటూ తెల్లదొరలపై 'లాంగ్‌మార్చ్' నిర్వహించి, వాడవాడలా స్వాతంత్ర్య కాంక్షను ఉధృతపరిచిన కర్మయోగిగా కీర్తించబడినాడు. ఆంగ్లేయులారా భారత్ వదలండి అనేది నినాదం అయింది. భారత జాతికి గాంధీజీ 'కరో యా మరో' (చేయి లేదా చావు) సందేశమిచ్చి ఉత్తేజపరిచాడు.ఈ ఆందోళన పూర్తిగా అహింసా మార్గంలో సాగాలని ఆశించాడుగాంధీ. కానీ అలా జరగలేదు. దేశంలో స్వాతంత్ర్య భావన ఉప్పెనలా ఎగిసిపడడంతో వేలాదిగా ప్రజలు బందీలయ్యారు. తుపాకి తూటాలకు బలయ్యారు. లాఠీ దెబ్బలు తిన్నారు.ఇలా బాపూజీ ఆశయాలకు ప్రభావితమైన భరత జాతి యావత్ పరిపూర్ణమైన విశ్వాసంతో ఆయన అడుగుజాడల్లో నడిచి స్వాతంత్ర్య సముపార్జనలో భాగస్వామ్యం కాగలిగింది.భిన్న భావాల సమూహాలు, విభిన్న పరిస్థితులు, అసమానతలు, మత విద్వేషాలు ఉన్న పరిస్థితుల్లో భరతజాతిని ఒక్కతాటిపై నడిపించడం సామాన్యమైన విషయం కాదు.స్వాతంత్ర్య పోరాటంలో గడ్డిపోచలు పేని గట్టి ఏనుగునే బంధించినట్లు బ్రిటిష్ మత్తగజాలను అహింస అనే ఆయుధంతో బాపు ఎక్కడో ఒకమూలనపిలుపునిస్తే, దేశం నలుమూలలా ఆసేతు హిమాచలం భరతజాతి హోరెత్తి పోరాడినారు. అది ఆయన సంఘటిత శక్తికి నిదర్శనం. ఢిల్లీలో గాంధీజీ నిరాహార దీక్షకు కూర్చుంటే గల్లీలోని వారందరూ అన్నం ముట్టుకోలేదు. 'గాంధీ మార్గం' అనేది నాలుగు అక్షరాల పదం కాదు.అక్షరాల అగ్నిపథం. నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధతే ఆయనను మహాత్మున్ని చేసింది. సూర్యుడు అస్తమించని బ్రిటిష్ రాజ్యమని బీరాలు పలికిన వారికి పడమట దారిచూపిన దృఢసంకల్పం గాంధీజీది.ఆ సంకల్ప స్ఫూర్తితో,ఆత్మవిశ్వాసంతో తరతరాల భరత జాతి నరకయాతనను తీర్చినారు. భరతమాత తలరాతను మార్చి విధాతగా వెలుగొందాడు. భారతదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు సిద్ధించిన అనంతరం కూడా ఎటువంటి పదవులను ఆశించలేదు. భారత జాతిపిత'గా పిలుస్తారు. ఆయన చివరకు గాడ్సే చేతిలో 1948 జనవరి 20న నేలకొరిగారు. సత్యశోధన ఆత్మకథతో తన జీవితం తెరిచిన పుస్తకం అని ప్రపంచం ముందు ఉంచారు. తన జీవితంలో మొత్తంగా 2,338 రోజులు అంటే ఆరు సంవత్సరాల నాలుగు నెలలు జాతి బానిసత్వ విముక్తి కోసం జైలుజీవితం గడిపారు. మార్టిన్‌లూథర్, నెల్సన్ మండేలా, దలైలామా, ఒబామా ఇలా పలువురికి ఆయన మార్గదర్శి.'ఇలాంటి వ్యక్తి ఈ భూమండలంపై మన మధ్య నడయాడాడంటే భావితరాలు నమ్మవు' అని ఐన్‌స్టీన్ అన్నారు. వీరికి 11భాషల్లో అద్భుత ప్రతిభ ఉంది.గాంధీ గారి బొమ్మతో ప్రపంచవ్యాప్తంగా 80 దేశాలో 250 స్టాంపులు ఉన్నాయి. 70కిపైగా దేశాలలో ఆయన విగ్రహాలు ఉన్నాయి. మన దేశంలో 75ఏళ్ల స్వాతంత్ర్య వజ్రోత్సవాలను జరుపుకున్నాం.నాటి సంఘటనలను వారి, త్యాగాలను స్మరించుకోవడం అభినందనీయమే. కానీ ప్రపంచ దేశాలను ప్రభావితం చేసిన గాంధీజీ మార్గాన్ని ఆచరిండచంలో మన పాలకులు, పాలితుల్లోస్ఫూర్తికొరవడుతుంది. నేడు దేశంలోని తాజా పరిస్థితులు. నాడు మన మహాత్ముడు అర్ధరాత్రి మగువ నడిస్తే,అదే స్వాతంత్ర్యం అన్నాడు. నేడు నవ భారతంలో పట్టపగలే మగువను నగ్నంగా నడిపిస్తున్న ఉదంతాలు చూస్తుంటే మీరు చెప్పిన మూడు కోతుల నీతికథ వీరి వికృత చేష్టల ముందు చిన్నబోతుంది.. అర్ధరాత్రే కాదు కదా! పట్టపగలే మగువే కాదు మాన్యులు కూడా బాట నడవరు పూట గడవదు భద్రత లేకుండా! అని సగటు భారతీయుడు ఆవేదన చెందుతున్నాడు. దీనిని సమిష్టి బాధ్యతతో నిర్మూలించుకోవాల్సి ఉంది. ప్రజలందరికీ సమాన స్వేచ్ఛ, బలవంతులకు, బలహీనులకు సమాన అవకాశాలు ఉండడం లేదు. జాతి నేతలు కాంక్షించినట్లు స్వేచ్ఛా, స్వాతంత్ర్య ఫలాలు సామాన్యులకు అందివచ్చాయా అంటే? లేనే లేదు.ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం వర్ధిల్లుతుందాఅంటే? కానేకాదు. ఆదాయంలో అసమానతలు ఆకాశాన్నంటుతున్నాయి. మనదేశం అన్ని రంగాల్లో చిన్నదేశాల కన్నా వెనుకబడిపోతుంది. ఎందరో సమరయోధుల బలిదానాలతో ఒనగూడిన స్వాతంత్ర్య ఫలాలను విశాల ప్రజానీకానికి చేరవేయడంలో, వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. గాంధీజీ కలలు గన్న స్వతంత్ర్యం కేవలం రాజకీయమైనది కాదు. కొత్త భావాలతో సరికొత్త సమసమాజాన్ని సృష్టించాలనుకున్నాడు.ఆ మహనీయుడి ఆత్మవిశ్వాసంతో కూడిన శాంతిమార్గంలో ఈ జగత్తును పూర్ణత్వం వైపు నడిపించాలన్న సందేశస్ఫూర్తితో నేటిపార్టీలు పాలనావిధానాలు అమలుచేస్తూ,శాంతిసౌభాగ్యాలతో కూడిన సమసమాజంస్థాపించినప్పుడే వారికినిజమైన నివాళులు అర్పించినవారవుతారు. ●

# కౌలు రైతులకు భద్రత కల్పించాలి



తండ ప్రభాకర్ గౌడ్

వ్యవసాయం కౌలు రైతు పాలిట శాపంగా తయారైంది. ఒకవైపు అనావృష్టి మరో వైపు అతివృష్టి. కౌలు రైతుల కష్టాన్ని కన్నీటిపాలు చేస్తోంది. సాగు బడికి ఎలాంటి ప్రభుత్వాల సాయం లేకున్నా అప్పోసప్పో చేసి పంట సాగుచేసి ఎదుగుతున్న దశలో వరదలు, ప్రకృతి విపత్తులు రైతుల ఆశలను ఆవిరి చేస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో పంటలు నీట మునగడం, నేలలు కోతకు గురవటం, మళ్లీ సాగు చేయడానికి పెట్టుబడి లేకపోవడంవల్ల కౌలు రైతు నిరాశ చెందుతున్నాడు. సకాలంలో ప్రభుత్వాల సాయం అందకపోతే కౌలు రైతు పరిస్థితి ప్రమాదంలో పడుతుంది. దేశంలోనూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ వ్యవసాయ ఉత్పత్తిలో కౌలు రైతులు కీలక పాత్ర వహిస్తున్నారు. భూ యజమాని నుండి భూమిని ఒప్పందం ప్రకారం సాగుకు తీసుకొని సొంతపెట్టుబడితో రిస్క్‌తో కౌలు రైతులు సాగు చేస్తున్నారు.ఒక అంచనా ప్రకారం భారతదేశంలోని రైతులలో 20శాతం మంది కౌలు రైతులే. ఆంధ్రప్రదేశ్‌లో 24 లక్షల మంది, తెలంగాణలో 22 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. కౌలుదారుల రక్షణ చట్టం1950, లైసెన్సుడ్ సాగుదారులచట్టం 2011 కౌలుదారుల రక్షణకై అనేకచర్యలు సూచించినా అవేవీ వీరి బాధలను దూరం చేయలేకపోతున్నాయి. కౌలు రైతులలో మూడు వంతులలో రెండువంతులు ఉండే వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాల, రైతులు తగినంత పెట్టుబడి సాయంలేక వరుణుడి కరుణాకటాక్షాలపై ఆధారపడి సాగు చేస్తూ పత్తి, మిర్చి,వరి, మొక్కజొన్న లాంటి పంటలను అధికంగాసాగు చేస్తున్నారు. ఎన్నోఏళ్లుగా సాగుచేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందడం లేదు.భూ సమస్యలు పెరిగినా నేటి పరిస్థితుల్లో యజమానులు రాతపూర్వక అగ్రిమెంటులు లేకుండా జాగ్రత్త పడుతూ కొద్ది సంవత్సరాలకే మరొకరికి కౌలుకిస్తూకౌలు రేట్లు పెంచుతున్నారు. సాగుదారులుగా ఎలాంటి పత్రాలు లేకపోవడం వల్ల బ్యాంకులనుండి రుణాలు, పంట నష్టపరిహారం, సబ్సిడీలు లాంటివి కౌలు రైతులకు అందడంలేదు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్రాలు అందిస్తున్న పంటసాయం నేరుగా భూ యజమానులకే అందుతుండడం వల్ల కౌలుదారులు నిస్సహాయులుఅవుతున్నారు. పెట్టుబడి కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, విత్తన కంపెనీలు, ఎరువులు, పురుగుమందుల దుకాణా యజమానులనాశ్రయించి నష్టపోతున్నారు. నకిలీ విత్తనాలు,ప్రకృతి విపత్తులు వీరిని దారుణంగా దెబ్బతీస్తున్నాయి. అరకొరగా ప్రభుత్వం అందించే పంట నష్టపరిహారం వీరికి అందడంలేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించే సమయంలో కొనేవారు లేకపోవడం, తక్కువ మద్దతు ధర, అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తడం,కాటాలో మోసం, ఆలస్యంగా డబ్బులు ఇవ్వడం వంటి సమస్యలు వల్ల కౌలు రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకసారి కౌలు ధారయితే ఇక జీవితాంతం కౌలుదారే అన్నమాట నిజమయ్యేలా పరిస్థితులు నేడు దాపురిస్తున్నాయి. వ్యవసాయం లాభసాటిగా లేక కౌలురైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కౌలు రేట్లు తరి భూమికి 25వేల రూపాయలు, కుష్కి పది నుండి 20వేల రూపాయలు చేరుకోవడం, కౌలు భూమి కోసం పోటీ పెరగడం, ప్రకృతి వైపరీత్యాలు, నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాల సమస్య, వయస్సు భారం, కోతుల బెడత తదితర కారణాలవల్ల వీరికి అవస్థలు తప్పడం లేదు. కౌలుదారుల రక్షణకై ప్రభుత్వాలు ఇప్పటికైనా పటిష్టకార్యాచరణ రూపొందించాలి. సమగ్ర క్షేత్రస్థాయి పంటల సర్వే చేసి కౌలురైతుల వివరాలు సేకరించి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదుచేయాలి. దీని ఆధారంగా వ్యవసాయ అధికారులు తహసిల్దార్లు, పరిశీలించి, రైతు గుర్తింపు కార్డులు జారీచేయాలి.ఈ కార్డు ఆధారంగా రైతుబంధు, కిసాన్ సమ్మాన్, రైతు భరోసాలాంటి పంట సాయం పథకాలను కౌలుదారులకు ఇవ్వాలి.ప్రతి సంవత్సరం ఈ వివరాలను అప్డేట్ చేస్తూ ప్రకృతి విపత్తులు సంభవించిన పక్షంలో పంట నష్టపరిహారం వీరికే నేరుగా అందేలా చేయాలి. కౌలు కార్డు ఆధారంగా బ్యాంకులు, సహకార పరపతి సంఘాల ద్వారా పంట రుణాలు ఇవ్వాలి. కౌలుదారులు మరణిస్తే ఐదు లక్షల బీమా చెల్లించాలి. పంటల బీమా వర్తింపచేస్తూ మద్దతు ధరకు కౌలు రైతు ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించాలి.కౌలుదారులను ఐదు సంవత్సరాలకు ముందే తొలగించే భూ యజమానులపై తహసీల్దారులు తగిన చర్యలు తీసుకోవాలి. చట్టం ప్రకారం కౌలుకి ఇవ్వడం నిషేధం అన్న విషయాన్ని భూ యజమానులకు తెలియపరిచి ప్రభుత్వం నిర్ణయించిన కౌలు పరిమితినిదాటి అధిక కౌలు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కౌలు అగ్రిమెంట్లు తప్పనిసరిగా రిజిస్టర్ చేసేలా ఒక పోర్టల్ రూపొందించి అవగాహన కల్పించాలి. దున్నేవాడిదే భూమి అన్న చట్టం స్ఫూర్తి అమలు కాకపోయినా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ప్రభుత్వాలు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి. ●

# బిల్లు ఆచరణలోకి వచ్చినప్పుడే మహిళలకు ఆనందం!

కైలసాని శివప్రసాద్

చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లు గత ఇరవైఏడు సంవత్సరాలుగా దేశంలోని మహిళలను ఊరిస్తూ వస్తుంది. 128వ రాజ్యాంగ సవరణ ద్వారా శాసనసభ, లోక్‌సభలలో 33శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మకమైన మహిళా బిల్లు 'నారీ శక్తి వందన్' పేరుతో పార్లమెంటులో అత్యధిక ఓట్లతో ఆమోదించబడటం గొప్ప పరిణామం. మహిళా బిల్లుపై పార్లమెంటులో సుదీర్ఘంగా ఎనిమిది గంటలపాటూ చర్చ జరిగింది. ఈచర్చలో అన్నిరాజకీయపార్టీలకు చెందిన అరవై మంది సభ్యులు తమ అభిప్రాయాలనుసభకు తెలియచేయడం గమనార్హం. అనంతరం జరిగిన ఓటింగ్‌లో పాల్గొన్న 456 మంది సభ్యులలో 454 మంది బిల్లుకు అనుకూలంగా ఓటువేయడం విశేషం.కేవలం యం.ఐ.యంకు చెందిన ఇద్దరు సభ్యులు మాత్రమే బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. తదనంతరం రాజ్యసభకు వెళ్లిన మహిళా బిల్లు అక్కడ పెద్దల ఆమోదం పొందడంలో ఎటువంటి ఆటంకాలు ఉండవని పార్లమెంటులో జరిగిన ఓటింగ్ సరళి తేటతెల్లం చేస్తుంది. మహిళాబిల్లు కార్యరూపం దాల్చి దశాబ్దాల తమ కలసాకారం అవుతున్న సమయంలో హర్షాతిరేకలు వ్యక్తం చేస్తుందనుకున్న మహిళాలోకం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడం ఆశ్చర్యకరం. విద్యావంతులు, ఉద్యోగస్తులు, గృహిణులు, వివిధ రంగాలకు చెందిన మహిళలు ప్రస్తుతం యన్.డి.ఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లుపై హర్షం వ్యక్తం చేస్తూనే బిల్లు ఆచరణ విషయంలో అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం. గతంలో వలే ప్రస్తుత బిల్లు మహిళలను మభ్యపెట్టేదేనని కొంత మంది మహిళలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా మరికొంత మంది గృహిణులు మాత్రం 'వంటింటి ఓట్లుపొందే ఎత్తుగడ'గా ఈ బిల్లును అభివర్ణిస్తుండడం చర్చనీయాంశం. మూడుదశాబ్దాలుగా మహిళా బిల్లు విషయంలోదేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అవలంభించిన అవకాశవాద రాజకీయ నేపథ్యం, ప్రస్తుత బిల్లు కార్యాచరణకు నిర్దేశించిన కాలపరిమితితో కూడిన నియమాలు, అధికారంలోకి వచ్చిన తొమ్మిదిసంవత్సరాలు బిల్లుపై నోరు మెదపకుండా ఎనిమిది నెలలో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హడావిడిగా ప్రత్యేక సమావేశాలు ఏర్పరచిమహిళా బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన వైనాన్ని దృష్టిలో ఉంచుకొని మహిళలు ఈ విధమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది.




1996లోయునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి చెందిన అప్పటి ప్రధాని దేవెగౌడ మొట్టమొదటి పర్యాయం మహిళాబిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఆ సమయంలో బిల్లు పార్లమెంటు ఆమోదం పొందకపోవడంతో 1998,1999,2002, 2003 సంవత్సరాలలో కూడా అప్పటి ప్రధాని వాజ్‌పేయి నాయకత్వంలో మహిళాబిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే తిరస్కరణకు గురైంది. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం 2010లో మహిళా బిల్లు ప్రవేశపెట్టగా ఆ బిల్లు సభ ఆమోదం పొంది లోక్‌సభకు పంపడం జరిగింది.లోక్‌సభలో 2014 వరకు నాలుగు సంవత్సరాలు మహిళాబిల్లు అటకెక్కడం జరిగింది. మహిళాబిల్లు పార్లమెంటులో మొట్టమొదటి పర్యాయం ప్రవేశపెట్టిన 1996 నుంచి నేటి వరకు గడచిన 27 సంవత్సరాలలో 17 సంవత్సరాలు బిజెపి ఆధ్వర్యంలోని యన్.డి.ఏ అధికారంలో ఉండగా 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యుపిఏ ప్రభుత్వం అధికారం అనుభవించింది. ఈ పరిణామం క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రస్తుత యన్.డి.ఏ ప్రవేశపెట్టిన మహిళా బిల్లు ఆచరణ విషయంలో మహిళలు వ్యక్తం చేస్తున్న అనుమానాలు సమంజసమైనవే అని కచ్చితంగా చెప్పవచ్చు. అదే విధంగా పార్లమెంటు ఆమోదం పొందిన ప్రస్తుత మహిళాబిల్లు జనగణన నియోజకవర్గాల పునర్విభజన తరువాత మాత్రమే ఆచరణలోకి వస్తుందని బిల్లులో పొందుపరచడంతోపాలు లోక్‌సభలో ఈవిషయాన్ని స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ స్పష్టంచేశారు. దీని ప్రకారం 2027తర్వాత దేశంలో రాబోయే ఎన్నికల సమయంలోనే మహిళా బిల్లు ఆచరణలోకి వచ్చే అవకాశం ఉంది. ఈ పరిణామం ప్రామాణికంగా బిల్లు ఆచరణలోకి తెచ్చే విషయంలో బిజెపి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుంది. రాజ్యసభలో పూర్తిస్థాయిలో మెజారిటీ లేకున్నా దశాబ్దాలు దేశాన్ని పట్టి పీడించిన ఆర్టికల్ 370, త్రిపుల్ తలాక్ వంటిఅనేక సున్నితమైన సమస్యలను ఉభయసభల ద్వారా ప్రధాని మోడీ నాయకత్వంలోని యన్.డిఏ ప్రభుత్వం సులభంగాపరిష్కరించింది. ఆ సమయంలో ప్రధానినరేంద్రమోడీ సమర్థవంతమైన నేతగా కీర్తి ప్రతిష్టలు సంపాదించారు.అదే సమర్థవంతమైన ప్రధాని నాయకత్వంలోని యన్.డి.ఏప్రభుత్వం 2024ఎన్నికలు నుంచే ఆచరణలోకి తెచ్చేఅవకాశం ఉన్నా 207తరువాత వచ్చే ఎన్నికలనుంచే మహిళాబిల్లు ఆచరణలోకి వచ్చేటట్లు ఎందుకు రూపొందించారో మేధావులకు సైతం అంతుచిక్కడంలేదు. ఏదిఏమైనా మహిళాబిల్లు ఆచరణలోకి వచ్చినప్పుడేమహిళలు ఆనందపడే అవకాశం,తద్వారా బిల్లు ప్రవేశపెట్టిన పార్టీకి లబ్ధిచేకూరే అవకాశం ఉంటుంది. ●

05ATP27_05ATP27.qxd 01-10-2023 PM 10:24 Page 1

పికెడి03 : మాట్లాడుతున్న బికె.పార్థసారధి
పికెడి04 :



# సర్పంచుల నిధులు రాబట్టేందుకై జిల్లా కేంద్రంలో ధర్నా



జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగభూషణం

**తాడిమర్రి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం పంపిన 8వేల కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి జగన్ అడ్డగోలుగా సర్పంచులకు ఇవ్వకుండా మళ్లించుకోవడంపై సర్పంచుల ఆధ్వర్యంలో గాంధీ జయంతి రోజున అనంతపురంలోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్నట్లు సర్పంచుల సంఘం అధ్యక్షులు నిడిగల్లు నాగభూషణం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతపురంలోని టవర్‌క్లాక్ వద్ద గల గాంధీ విగ్రహం వద్ద రెండు జిల్లాల నలుమూలల నుంచి సర్పం చులు అంతా విరివిగా ముందుకు వచ్చి సర్పంచులకు రావాల్సిన నిధులను రాబట్టేం దుకు ధర్నాకు రావాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుని నుంచి అన్ని గ్రామ సర్పంచులకు విషయాన్ని తెలియజేశామన్నారు. కావున సర్పంచులు అందరూ ఈ ధర్నాలో పాల్గొని పంచాయితీలకు రావాల్సిన డబ్బులు అన్ని వచ్చే విధంగా జగన్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

# నిరాహార దీక్షను జయప్రదం చేయండి

**- జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్**

**గుడిబండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్

చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహజంచే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజు నాథ్ తెదేపా శ్రేణులను కోరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు సోమ వారం ఉదయం 10 గంటలకు గుడిబండ మండల పరిధిలోని మోరుబాగలు గ్రామ పంచాయితీ, 2 గంటలకు గుణేమోరుబాగల్ గ్రామ పంచాయితీలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునా యుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నిరాహార దీక్షచేసి ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుం దని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేఏస్వామి, మడకశిర తేదేపా పరిశీలకులు పార్థసారధి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి హాజరనవుతారని కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మండల వ్యాప్తంగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



మానవ హారం నిర్వహించిన విద్యార్థులు


**గుడిబండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని మోరుబాగలు, ముత్తుకూరు, తాళ్లకెర, చిగతుర్పి తదితర గ్రామాలలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు కరుణాకర్‌గౌడ్, మండల పరిపాలన అధికారి నారాయణప్ప, ఈఓఆర్డి నాగరాజునాయక్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచు కరుణాకర్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. అలాగే మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించి మానవ హారంగా ఏర్పడి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తిప్పేస్వామి, జగదాంబ కిష్టప్ప, రంగస్వామి, శివరుద్రమ్మ హనుమంతరాయప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ చంద్రప్ప, పంచాయితీ కార్యదర్శిలు రమేష్, అజయ్, అమరీష్, ఉపాధ్యాయులు అజాహర్, శివలింగప్ప, సచివాలయ సిబ్బంది గిరి, రాజు, గోవిందప్ప, దేవిబాయ్, సంజన, యంజారప్ప తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతిగృహాల్లో సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- వార్డెన్లు స్థానికంగా నివాసముండేలా చర్యలు చేపట్టాలి**

**- విలేఖరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూఓ పరిధిలోని పట్టణంతోపాటు వివిధ మండలాల్లోని సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. శిధిలమైన భవనాలు, మరుగుదొడ్లు, స్నానపు గదులు తదితర సమస్యలతోపాటు మెనూ ప్రకారం భోజనం అందక వసతిగృహాల్లో విద్యార్థులు ప్రతి నిత్యం అష్టకష్టాలు పడుతున్నారన్నారు. పలువురు వార్డెన్లు స్థానికంగా నివాసం ఉండటం లేదని వసతి గృహాలకు చుట్టపు చూపుగా వచ్చి వెళుతూ విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు. ఏఎస్‌డబ్ల్యూఓ, డీఎస్‌డబ్ల్యూఓలు వెంటనే హాస్టళ్లను సందర్శించి సమస్యలు పరిష్కరించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు అరుణ్, అశోక్, రషీద్, భరత్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన గ్రీవెన్స్ రద్దు

**పుట్టపర్తి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డిలు వేరువేరుగా ప్రకటనలు విడుదల చేశారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమంను రద్దు పరచడం జరిగిందని, కావున ప్రజలు ఇది గమనించి జిల్లా కేంద్రాన్ని రావద్దని వారు సూచించారు.

# వైఎస్ఆర్‌సిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి

**పెనుకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



పార్టీలో చేరిన వారితో బికె పార్థసారది

పెనుకొండ మండలం కురుబవాండ్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు 25 కుటుంబాలు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి చేస్తున్న అరాచకాలను ఖండిస్తూ చంద్రబాబునాయుడు అక్రమ కేసులు బనాయించినందుకు తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నామన్నారు. వైఎస్ఆర్‌సిపి నాయకులు ప్రసాద్ ఆధ్వర్యంలో తేదేపాలో చేరిన వారిలో బమిద్ది మైలారప్ప, మిద్ది లింగమయ్య, చిన్న అంజినప్ప, మ ఇద్ది శివయ్య, పవన్‌కుమార్, వార్డు మెంబర్ నరసిహులు, వినోద్‌కుమార్, వెంకట్, రామచంద్ర, నగేష్, అశ్వతప్ప, పోతన్న, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, నీలకంఠరాయుడు, నాగేంద్ర, చిక్కప్ప, ఆంజినేయులు, హుస్సేన్, నాగరాజు, జయప్ప, గంగాద్రి, రామాంజినేయులు, నరేష్, మూర్తి, ఆదినారాయణ, గోపాల్, జీవన్, కమ్మిటి చంద్ర ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సాధికార అధ్యక్షులు కేశవయ్య, మాజీ సర్పంచు సుబ్బరాయుడు, రాంపురం సర్పంచు శ్రీనివాసులు, పాలడుగు చంద్ర, గుంటూరు నాగరాజు, ఆదిశేషు, అమ్మవారిపల్లి సిద్దప్ప, భాస్కర్‌రెడ్డి, వెంకటగిరి పాళ్యం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించాలి

**- స్వచ్ఛత సేవా అభియన్‌లో జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా**





బళ్లారిలో స్వచ్ఛత శ్రమదాన కార్యక్రమాన్ని జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా ప్రారంభించినప్పటి దృశ్యం

**బళ్లారి, అక్టోబర్01, ప్రభాతవార్త ;**

ప్రతిఒక్కరూ మన చుట్టుపక్కల పరిసరాల స్వచ్ఛత పట్ల హెచ్చు శ్రద్ధ వహించాలని, పరిశుభ్రత పాటించడం కర్తవ్యంగా తీసుకుంటే తప్పా ఉత్తమ ఆరోగ్యం పొందలేమని, సార్వజనికులు దిన నిత్యం ఉపయోగించిన వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని రోడ్లపై వేయకుండా ఇళ్ల ముందుకు వచ్చే మున్సిపల్ చెత్త తరలింపు వాహనాలకు వేయడం విధిగా భావించాలని జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మాగాంధీజీ 154వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చిన స్వచ్ఛతసేవా అభియాన్ కింద ఆదివారంనాడు నగరంలోని కేఎస్ఆర్‌టీసీ బస్టాండు, రైలే వ్స్టేషన్ తదితర చోట్ల చేపట్టిన స్వచ్ఛత శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పరిసర స్వచ్ఛత పట్ల జిల్లా యంత్రాంగం, మహానగరపాలికె యంత్రాంగంతో కలిసి ఇప్పటికే ప్రజలకు తగినంత అవగాహన కల్పించినట్లు, వినియోగించిన వస్తువులను, ఇతర వ్యర్థాలను తమ ఇళ్ల ముందు పారవేయకూడదని, మున్సిపల్ నగరపాలికె వాహనాలకు మాత్రమే అందజేయాలని, స్వచ్ఛత గురించి, పరిశుభ్రత పాటించే విషయమై ఇంట్లోని తమ పిల్లలకు స్పష్టంగా తెలియజెప్పాలని, తద్వారా కుటుంబ సభ్యుల ఆరోగ్యం పరిరక్షించుకునే పరికల్పనకు అందరూ సహకరించాలన్నారు. స్వచ్ఛత శ్రమదాన కార్యక్రమంలో నగరమేయర్ డి.త్రివేణి, ఉప మేయర్ జానకి, జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఖలీల్‌సాహెబ్, జిల్లాస్థాయి వివిధ శాఖల అధికారులు, నగరపాలికె సభ్యులు, సిబ్బంది, వివిధ సంఘసంస్థల పదాధికారులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# బళ్లారిలో అనువ్రత ఉద్దోదన ఆధ్యాత్మిక, శాంతి వారోత్సవాల శ్రీకారం







బళ్లారి జైన్ సమాజం వారి అనువ్రత ఉద్దోదన సప్తాహ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ధర్మ గురువులు

**బళ్లారి, అక్టోబర్01, ప్రభాతవార్త ;**

స్థానిక జైన్ సమాజం ఆధ్వర్యంలోని తేరాపంత్ మందిరంలో అనువ్రత ఉద్దోదన సమితి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక, శాంతి జాగృతి బోధనల అనువ్రత ఉద్దోదన వారోత్సవాలను కళ్యాణమఠం స్వామిజీ శ్రీ కళ్యాణస్వామి శ్రీకారం చుట్టారు. స్థానిక మారుతీకాలనీలోని జైన్ మందిరంలో జైన్ ధర్మ గురువులు డా.మునిపుల్కిత్‌కుమార్, ఆదిత్యకుమార్‌ల సమక్షంలో బోధనలకు శ్రీకారం చుట్టిన కళ్యాణస్వామిజీ సమాజంలో శాంతి, సౌహార్దత, సమైక్యతాభావం నెలకొన్నప్పుడే దేశం నాలుగు కాలాలపాటు సుభిక్షంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. హింసను వీడి అహింసామార్గంలో నడిచినప్పుడే మానవుడి జన్మ సార్థకమవుతుంది. ప్రతిమతం ధర్మగ్రంథాల్లో ప్రధానంగా ప్రజల మధ్య శాంతి, మంచితనం, తోటి మనుషులతో సోదరభావంగా మెలిగినప్పుడు మాత్రమే మానవజన్మ సార్థకమవుతుందని చెప్పారు. ఇదే సందర భంలో ముస్లీం, క్రైస్తవ, జైన్ మతాలకు సంబంధించి ధర్మగురువులు తమ బోధనల ద్వారా హాజరైన ప్రజలకు జాగృతి కల్పించారు.

ఈ సందర్భంలో సమితి నాయకులు బసంత్‌చాజడ్, కె.బి.సిద్ధలింగప్ప, జైన్ సమాజపు వివిధ విభాగాలకు చెందిన యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# పాలడైరీని ప్రారంభించిన సర్పంచ్ సంధ్య హరి





పాలడైరీని ప్రారంబిస్తున్న దృశ్యం

**కంబదూరు,అక్టోబర్ 1,ప్రభాతవార్త:**

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నాగరాజు,ఆశా అనే దంపతుల వారి నిర్వహణలో ఉన్న పాలడైరీని ఆ గ్రామ సర్పంచ్ సంధ్య హరినాథ్ ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ వాణ్యత గల పాలను సేకరించి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు విక్రయించి ప్రజా ఆరోగ్యన్ని కాపాడాలని తలంచి ప్రారంభించామన్నారు. ఈ అవకాశాన్ని పంచాయతీ పరిధిలోని ఓబుగానాపల్లి, జెక్కిరెడ్డిపల్లి, ఎర్రబండ గ్రామాలె కాకుండా చుట్టు ప్రక్కనున్న ఎనుమలదోడ్డి, రుద్రంపల్లి, గురివేపల్లి, మర్రిమాకులపల్లి, గుద్దేళ్ల వంటి గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోని పాల డైరీ అభివృద్ధికి సహకరించాలని వారు సవినయంగా విజ్ఞప్తి చేశారు.

# నిస్వార్థ ఆధ్వర్యంలో మన గ్రామం-స్వచ్ఛ గ్రామం

**- స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పబ్లిక్ జిమ్‌వద్ద శ్రమదానం**



నవోదయ, ఎన్‌ఎంఎంఎస్ పిల్లలతో కలిసి మొక్కలు నాటుతున్న నిస్వార్థ సంస్థ ప్రతినిధులు



పబ్లిక్ జిమ్‌వద్ద శ్రమదానం చేస్తున్న నిస్వార్థ ప్రతినిధులు

**ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆదివారం నిస్వార్థ నవతర సామాజిక స్వచ్ఛంధ సేవా సంస్థ గాంధీ జయంతిను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక పబ్లిక్ జిమ్ వద్ద శ్రమదానం నిర్వహించింది. నవోదయ, ఎన్‌ఎంఎంఎస్ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కలిసి పరిసరాలను శుభ్రంచేసి మొక్కలు నాటారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రతి ఒక్కరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఎక్కువ ఆక్సిజన్ అందజేయడమే కాకుండా నీరు లేకపోయినా బ్రతకగలిగే కానుగ మొక్కలను నాటడం జరిగిందన్నారు. వర్షాకాలంలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటితే అవి బాగా పెరిగి పెద్దవవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ సంస్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్, ప్రతినిధులు ఆది రాజేష్, రమేష్, నూర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యంపై దృష్టి కేంద్రీకరించాలి

**కొత్తచెరువు, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయానిజిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తెలిపారు. ఆదివారం ఉదయం స్వచ్ఛతహీ సేవలో భాగంగా జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల శ్రీసత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏక్ తారీక్, ఏ ఘంటా శ్రమదాన్ కార్యక్రమం నిర్వహించారు. శ్రమదానంలో అధికారులు,చీపుర్లు చేతబట్టి పాఠశాలను శుభ్రం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, ఎన్‌సిసి విద్యార్థులు చెత్తాచెదారంను తొలగించి శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 జయచంద్ర, సర్పంచ్ రాధా, ఈఓఆర్‌డి వివి సిద్ధారెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోపాల్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న అధికారులు దృశ్యం

# స్వచ్ఛత హి సేవలో భాగస్వాములు కండి

**- ఆర్‌డిఓ భాగ్యరేఖ**



స్వచ్ఛహిత సేవలో భాగంగా పరిసరాలను శుభ్రపరుస్తున్న సిబ్బంది

**పుట్టపర్తిరూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

పరిశుభ్రమైన పుట్టపర్తిని తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం పుట్టపర్తి ఆర్‌డిఓ కార్యాలయం ప్రాంగణంలో సిబ్బందితో కలసి స్వచ్ఛహిత సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం పరిసరాల్లో ముళ్ళపొదలను తొగించి పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం ఆర్‌డిఓ భాగ్యరేఖ మాట్లాడుతూ, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని కోరారు. మన ఆరోగ్యం మనచేతుల్లోనే ఉంటుంది కావున ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని స్వచ్ఛహిత సేవలో పాలు పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు రోళ్ళకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రాక

**శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 01, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్‌రెడ్డి సోమవారం శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని రోళ్ళ మరియు నీలకంఠాపురం గ్రామాలకు రానున్నట్లు జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయనతో పాటు ప్రకృతి వ్యవసాయ ప్రధానా కార్యదర్శి టి.విజయ్‌కుమార్‌లు అక్కడ జరిగే కార్యక్రమాలలో పాలుపంచుకోనున్నట్లు వారు తెలియజేశారు. వారు ఉదయం 07:15 గంటలకు హైదరాబాద్ విమానాశ్రయం నుండి బెంగుళూరు విమానాశ్రయంకు 08:25 గంటలకు చేరుకొని కొద్దిసేపు విశ్రాంతి అనంతరం 08:45 గంటలకు అక్కడి నుండి బయలుదేరి రోడ్డు మార్గం ద్వారా 10:30 గంటలకు రోళ్ళ చేరుకుంటారని, రోళ్ళ, నీలకంఠాపురం గ్రామాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని మధ్యాహ్నం 03:45 గంటలకు బెంగుళూరు విమానాశ్రయం బయలుదేరి వెళ్ళనున్నట్లు తెలియజేశారు. 06:55 గంటలకు బెంగుళూరు విమానాశ్రం చేరుకొని ప్రత్యేక విమాన ంలో విజయవాడ గన్నవరం విమానాశ్రయంకు బయలుదేరి వెళ్ళనున్నట్లు తెలియజేశారు.

# వైఎస్ఆర్‌టిఎఫ్ నూతన కార్యవర్గం ఏర్పాటు



కె.వెంకటశివారెడ్డి మండల అధ్యక్షులు



పి.కిష్టప్ప మండల ప్రధాన కార్యదర్శి

**కొత్తచెరువు, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

మండల వైఎస్ఆర్ టిఎఫ్ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లాప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యవర్గంను ఏగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవాధ్యక్షురాలిగా టి.సావిత్రమ్మ, అధ్యక్షునిగా కె.వెంకటశివా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి.కృష్ణప్ప, కోశాధికారిగా వై.అరుంధతి, ఉపాధ్యక్షులుగా పి.మంజులమ్మ, పి.శ్రీలత, సి.రమేష్, కార్యదర్శులుగా పి.పద్మావతి, సి.రవిచం ద్ర రెడ్డి, రామాంజినేయులు, జిల్లా కౌన్సిలర్లుగా సి.ప్రకాష్ రెడ్డి, ఎం.గోవింద్ నాయక్, డి.భాస్కర్ రెడ్డి, ఇ.ఉమాబాయి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ఏర్పాటులో వై.హనుమంతరెడ్డి, పి.సత్యనారాయణ రెడ్డి, రాజగోపాల్, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా మంత్రి నాగేంద్ర రాక.... స్వచ్ఛతాహి శ్రమదాన కార్యక్రమాలకు శ్రీకారం



జిల్లా మంత్రి బి.నాగేంద్ర

**బళ్లారి, అక్టోబర్01, ప్రభాతవార్త ;**

రాష్ట్ర యువజనసేవలు, క్రీడాశాఖ, ఎస్టీవర్గాల సంక్షేమం, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర సోమవారంనాడు జిల్లా పర్యటనకు రానున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు మహాత్మాగాంధీజీ జయంతి సందర్భంగా నగరంలోని ఏపీఎంసీ యార్డు ఆవరణలో జరిగే పరిశుభ్రత, స్వచ్ఛత శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఉదయం 10 గంటలకు విమ్స్ ఆస్పత్రి ఆవరణలోని మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి సమర్పిస్తారు. 10;30 గంటలకు జిల్లాధికారి కార్యాలయం ఎదుట గల జాతిపిత గాంధీజీ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించి నివాళులు సమర్పిస్తారు. 11 గంటలకు జిల్లాధికారి కార్యాలయం ఆవరణలోని గాంధీభవన్‌లో మహాత్మాగాంధీజీ 154వ జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 11;30 గంటలకు సంగనకల్ గ్రామంలో శిశుపాలన కేంద్రాన్ని ప్రారంభించి మధ్యాహ్నం 12;30 గంటలకు రూరల్ క్షేత్రంలోని మోకా గ్రామంలో రూర్బన్ యోజన కింద నూతన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తారు. 1;30 గంటలకు కొత్త ఎర్రగుడి గ్రామంలో భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం భవనాన్ని ప్రారంభించి గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2;30 గంటల నుంచి 3;30 గంటల వరకు గ్రామంలోని మొరార్జీదేశాయ్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారు. సాయంత్రం 4 గంటలకు మంత్రి నాగేంద్ర బళ్లారికి చేరుకుంటారు.

# ఆర్టీసీ డిపో, బస్టాండ్ ఆవరణంలో స్వచ్ఛతహి సేవ

**-చీపుర్లుపట్టి శ్రమదానం చేసిన డీయం బాలాజీ దయాల్ సిబ్బంది**



స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ డిపో, బస్టాండ్ ఆవరణంలో డిపో మేనేజర్ బాలాజీ దయాల్, సిబ్బంది శ్రమదానం నిర్వహించారు. చీపుర్లుపట్టి ఆవరణాలను శుభ్రంచేసి ప్రయాణీకులకు స్వచ్ఛతవల్ల చేకూరే ప్రయోజనాలను వివరించారు. డీయం బాలాజీ దయాల్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవని అందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు, గ్యారేజీ సిబ్బంది, బస్సుల డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 01-10-2023 PM 10:23 Page 1



## త్రోబాల్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన సావిత్రి

- అభినందించిన ప్రిన్సిపాల్ డి.ప్రశస్తకుమారి



సెలెక్టర్లతో విద్యార్థిని సావిత్రి. ఇన్‌సెట్‌లో సావిత్రి (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలలో సీఈసీ మోదటి సంవత్సరం చదువుతున్న ఆర్. సావిత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర త్రోబాల్ జట్టుకు ఎంపికైందని డి.ప్రశస్తకుమారి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం సెప్టెంబర్ 29వ తేదీన జరిగిన ఎంపిక పోటీలు జరుగగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన సావిత్రిను సెలెక్టర్లు రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారన్నారు. సావిత్రి ఇదివరకే రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికై ఉండటం విశేషం అన్నారు. విద్యార్థి కబడ్డీ, త్రోబాట్ రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జాతీయ జట్లకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన చైర్మెన్

-గ్రంథాలయ పన్ను పకడ్బందీగా వసూలు చేయాలని సూచన

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలోని శాఖా గ్రంథాలయాన్ని ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థల ఛైర్మెన్ ఎల్.ఎం.ఉమా మోహన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ గ్రంథాలయంలో రికార్డులు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయ పన్నుల వసూళ్లను పకడ్బందీగా వసూళు చేయాలని స్థానిక శాఖా గ్రంథాలయ అధికారి వై.ప్రతాప్‌రెడ్డికు సూచించారు. గ్రంథాలయానికి వచ్చిన పాఠకులను పలుకరించిన ఛైర్మెన్ గ్రంథాలయం పనితీరు, ఇక్కడ అందుబాటులోవున్న పుస్తకాలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రజలు, విద్యార్థులు గ్రంథాలయాలను సది్వినియోగం చేసుకోవాలని ఛైర్మెన్ ఎల్.ఎం.ఉమా మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు.



రికార్డులు పరిశీలిస్తున్న గ్రంథాలయ సంస్థల జిల్లా ఛైర్మెన్ ఎల్.ఎం.ఉమా మోహన్‌రెడ్డి

## మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ ర్యాలీ

- చీపుర్లుపట్టి ప్రధాన కూడళ్లను శుభ్రం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త



పట్టణంలో జరిగిన స్వచ్ఛతా హి సేవ ర్యాలీ దృశ్యం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ఆదివారం ఉరవకొండ పట్టణంలో మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ అవగాహన ర్యాలీ జరిగింది. స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి, మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామ్, స్వచ్ఛభారత్ మిషన్ మండల కో ఆర్డినేటర్ యం.జయప్రకాష్‌గౌడ్ పంచాయతీ సిబ్బంది కార్మికులు చీపుర్లుపట్టి స్థానిక క్లాక్‌టవర్, వైఎస్సార్ విగ్రహం కూడళి, ప్రైవేటు బస్టాండ్ ఆవరణంలో చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో మన ఇంటి పరిసరాలు, వీధులు, గ్రామాలను కూడా అదేవిధంగా శుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతన్నారు. స్వచ్ఛత ఎక్కడుంటుంతో ఆ ప్రాంతంలో నివశించేవారు ఆరోగ్యంగా ఉంటారన్నారు. వార్డు సభ్యులు వశికేరి మల్లికార్జున, పద్మావతి, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, పంచాయతీ సిబ్బంది, మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



క్లాక్‌టవర్ కూడళిలో చీపుర్లుపట్టి శ్రమదానం చేస్తున్న ఎంపీడీఓ, ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్

## పాము కాటుతో బేల్దార్ మృతి

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త



పాముకాటుతో మృతి చెందిన బోయ సుధాకర్

పట్టణంలోని 1వ వార్డు శాంతినగర్ ప్రాంతానికి చెందిన బేల్దార్ పని చేసుకొంటూ జీవిస్తున్న బోయ సుధాకర్ (30) పాము కాటుతో మృత్యువాత పడ్డాడు. సుధాకర్ శనివారం స్థానిక కురుబసన్న జిన్నాలో కూర్చొని ఉండగా పాటు కాటు వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో స్థానికులు, కుటుంబ సభ్యులు అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం అతనికి మెరుగైన చికిత్సకై వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సుధాకర్ మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె ఉండగా భార్య ప్రస్తుతం గర్భవతని కుటుంబ సభ్యులు తెలిపారు.

## 80 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధ ఓటర్లకు సన్మానం

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త



వృద్ధ ఓటర్లను సన్మానిస్తున్న దృశ్యం

80 సంవత్సరాలు వయసు పైబడిన వృద్ధ ఓటర్లను ఎన్నికల విభాగం అధికారులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని స్థానిక మండల రెవిన్యూ కారాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎన్నికల విభాగం సీనియర్ సహాయకుడు యం.బి.సాయిక్రిష్ణ వంశీ పట్టణానికి చెందిన వృద్ధ ఓటర్లు ఈశ్వరయ్య, ఎర్రిస్వామిలను స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాది ఎన్నికలని అలాంటి ఎన్నికల్లో సుదీర్ఘ కాలంలో ఓటు హక్కును వినియోగించుకొంటున్న వృద్ధ ఓటర్లను గౌరవించాలన్న ఉద్దేశంతో ఎన్నికల సంఘం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ గోపాల్, కమ్మ, కురుబ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు బి.తేజోనాథ్, కె.గోవిందు, వైసీపీ పట్టణ, గ్రామీణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, బోయ సుంకన్న, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, పీఏసీఎస్ డైరెక్టర్ బ్యాళ్ల ప్రసాద్, నాయకులు భీమరెడ్డి, లాలుస్వామి, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిలో పరిశుభ్రత కోసం కదం తొక్కారు

అగళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అక్టోబర్ 1న గంట శ్రమిద్దాం.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో సమిష్టిగా పాల్గొందామనే కార్యక్రమాన్ని ప్రకటించారు. అందులో భాగంగా కెజిబివి పాఠశాలలో పని చేసే విద్యార్థులు, అధ్యాపకులు ఎస్ఓ నాగరత్న ఆధ్వర్యంలో సమిష్టిగా పాఠశాల ఆవరణాన్ని శుభ్రం చేయడంతోపాటు ఆ వీధిని కూడా శుభ్రం చేశారు. కెజిబివి పాఠశాల గదులతోపాటు పరిసరాలను కిచెన్ సెంటర్‌ను, బాత్‌రూమ్‌లను అంతా చేయి చేయి కలిపి శుభ్రం చేసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా సమిష్టిగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎస్ఓ నాగరత్న తెలిపారు.

## మడకశిర వైకాపాలో పెరిగిన జోష్

మడకశిర టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



రామిరెడ్డి , పుట్టకామప్ప , స్టూడియో శ్రీనివాస్

మడకశిర నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. దీనికి ప్రధాన కారణం పార్టీ అధిష్టానం మండలాలకు నూతన కన్వీనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి వారిని అధజష్టానం గుర్తించి పదవులను కేటాయించింది. దీంతో ఎప్పటి నుంచో మండల కన్వీనర్ బాధ్యతలను ఆశిస్తున్న వారికి న్యాయం చేకూరినట్లు అయింది. మడకశిర మండల కన్వీనర్‌గా చందకచెర్ల గ్రామానికి చెందిన రామిరెడ్డి, పట్టణ కన్వీనర్‌గా పుట్ట కామప్ప, గుడిబండ మండల కన్వీనర్‌గా డియల్ ఎంజారేగౌడ్, అమరాపురం మండల కన్వీనర్‌గా త్రిలోక్‌నాథ్, రొళ్ల మండల కన్వీనర్‌గా నరసింహారెడ్డి, అగళి మండల కన్వీనర్‌గా స్టూడియో శ్రీనివాసులును నియమిస్తూ పార్టీ అధిష్టానం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో వైకాపా నియోజకవర్గ శ్రేణుల్లో నూతన ఉత్తేజం వెల్లువిరిసింది. తొలి నుంచి కష్టపడి మమ్మల్ని మండల కన్వీనర్లుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, అదే విధంగా స్థానిక శాసనసభ్యులు టిటిడి సభ్యులు డాక్టర్ తిప్పేస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. తన నివాసంలో మండల కన్వీనర్లు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి ఎల్లవేళలా అండగా నిలుస్తూ సేవలను అందిస్తున్న చందకచర్ల గ్రామానికి చెందిన రామిరెడ్డిని వరసగా రెండోసారి మండల కన్వీనర్‌గా నియమించడం పట్ల మండల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ స్థాపించిన రోజు తన గ్రామంలో మొదటి రోజే టపాసులు, బాణా సంచాలు కాల్చి స్వచ్ఛందంగా పార్టీలోకి చేరిన రామిరెడ్డికి తగిన గౌరవం లభించిందని నాటి స్మృతులను గ్రామస్తులు చర్చించుకున్నారు. తనకు రెండోసారి మండల కన్వీనర్‌గా నియమించినందుకు నాపై మరింత బాధ్యత పెరిగిందని పార్టీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని రామిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు పరిచిన సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు కలుపుకొని ఇంటింటా వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించి వైఎస్ఆర్‌సిపి గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

మడకశిర టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ నాగమల్లేశ్వరి

పట్టణంలోని బాలాజీ నగర్‌లో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మడకశిర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది, ప్రజలతో కలిసి 16, 18, 19వ వార్డులలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న గడ్డిని తొలగించమన్నారు. డ్రైనేజ్ క్లీన్, ప్లాస్టిక్ కవర్లు వేయడం, రోడ్లను ఊడ్చడం, పిచ్చి మొక్కలను తొలగించమన్నారు. ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకూడదని ్రపజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శంకరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు మంజుల, పద్మావతి, ఆరిఫా, లీలావతి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పావగడ పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమం

పావగడ, అక్టోబర్ 1 ప్రభాతవార్త




స్వచ్ఛతా కార్యక్రమం చేపట్టిన మున్సిపాలిటీ సిబ్బంది

అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా పావగడ పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చీఫ్ ఆఫీసర్ శంషుద్దీన్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ సిబ్బందిని అయిదు గుంపులుగా ఏర్పరిచి పావగడ పట్టణంలోని నూతన బస్టాండ్, పాత బస్టాండ్, శని మహాత్మా సర్కిల్, మధుగిరి ఊరు వాకిలి, పెనుకొండ ఊరు వాకిలి, దళవాయి బావి తదితర ప్రాంతాలలో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు కూడా సహకరించాలని చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ చెత్త బండిలో వేసి పావగడను చెత్త రహిత పావగడగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

## వైయన్ హొసకోటెలో ఉచిత ఆరోగ్య శిబిరం

పావగడ, అక్టోబర్ 1 ప్రభాతవార్త



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న దృశ్యం

పావగడ తాలూకాలోని వైఎన్ హొసకోటెలో ఆదివారం హెల్త్ సొసైటీ, వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ట్రస్టు, బెంగుళూరు ఎమ్మెస్ రామయ్య ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హెల్ప్ సొసైటీ అధ్యక్షులు మానం శశికిరణ్, శ్రీ వేంకటేశ్వర ఎడ్యుకేషన్ ట్రస్టు సెక్రెటరీ హెచ్‌వి.కుమారస్వామి, జెడిఎస్ నాయకుడు తిరుమణి నల్లాని సురేంద్రలు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. అత్యంత వెనుకబడిన పావగడ తాలూకాలోని గ్రామీణప్రాంతాల్లో ఉచిత ఆరోగ్య శిబిరాలు ఎంతో అవసరం ఉందన్నారు. ఇటువంటి శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే మహాభాగ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 నుంచి 300 మంది దాకా ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

## చంద్రబాబు అరెస్టు అక్రమం, అప్రజాస్వామికం..!

-19వ రోజు రిలే నిరాహార దీక్షల్లో టీడీపీ వడ్డే నాయకులు

-చంద్రబాబును విడుదల చేయాలంటే పట్టణంలో ప్రదర్శన



ఉరవకొండలో రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న టీడీపీ వడ్డే సామాజికవర్గం నాయకులు, కార్యకర్తలు

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మచ్చలేని నాయకుడు నారా చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమం, అప్రజాస్వామికమని టీడీపీ వడ్డే సామాజికవర్గం నాయకులు మండిపడ్డారు. టీడీపీ అధినేత, రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ "బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" అన్న నినాదంతో నియోజవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 19వ రోజు ఆదివారం టీడీపీ వడ్డే సామాజికవర్గం నాయకుల ఆధ్వర్యంలో కొనసాగాయి. కులవృత్తి ఉట్టిపడేలా దీక్షల్లో వడ్డేర్లు పనిముట్లతో పాల్గొని చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా వడ్డే సామాజికవర్గం నాయకులు మాట్లాడుతూ తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్ష కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడి 32 కేసుల్లో నిందితుడిగావున్న ముఖ్యమంత్రి జగన్ నీతికి నిజాయితీకు ప్రతిరూపమైన చంద్రబాబుపై కక్ష కట్టి అవినీతి మరక అంటించాలన్న ఉద్దేశంతో తప్పుడు కేసులు పెట్టించి జైలుకు పంపాడని వాపోయారు. అధికారం ఉందికదా అని నియంతృత్వ పోకడలు అవలంభిస్తున్న జగన్‌కు బుద్ధి చెప్పడానికి రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. త్వరలోనే చంద్రబాబు కడిగిన ముత్యంలా జైలు నుండి బయటకు వస్తారని ఆ తరువాత ఎన్నికలు ఎప్పుడు జరిగినా టీడీపీ విజయదుందుభి మ్రోగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వడ్డే సామాజికవర్గం నాయకులు వి.కె.ఆంజినేయులు, సుంకన్న, డాక్టర్ అంజి, చిన్న పెద్దన్న, లాలుస్వామి, సుధాకర్, శివశంకరయ్య, చిన్నబాబు, నారాయణస్వామి, తిమ్మప్ప, రాము,బాబు, వన్నూరుస్వామి,గాదిలింగ,రాజు, రమేష్, శ్రీరాములుతోపాటు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, నాయకులు ఎన్.విజయభాస్కర్, నూతేటివెంకటేష్, మోపిడిగోవిందు,మాదినేని రామాంజినేయులు, యర్రగుంట్ల వెంకటేష్, నెట్టం రాంబాబు, వి.సుంకరత్నమ్మ, దేవినేని పురుషోత్తం, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

## స్పెషల్ ఆఫీసర్ ప్రత్యేకంగా ఆవరణాన్ని ఊడ్చారు

అగళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



శుభ్రం చేస్తున్న ప్రత్యేక అధికారి సిబ్బంది

మండలానికి ప్రత్యేక అధికారిగా ఉన్న చంద్రశేఖర్ గంట శ్రమిద్దాం.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం.. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో ఒక గంటపాటు పాల్గొన్నారు. అగళి ఉన్నత పాఠశాల ఆవరణాన్ని పరిసరాలను ప్రత్యక్షంగా పాల్గొని చెత్తా చెదారాన్ని తొలగించారు. ఎంపిడిఓ కార్యాలయం ఆవరణాన్ని కూడా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రంగనాథ్, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది, ఏఓ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త చంద్రబాబులా గర్జించి టిడిపిని అధికారంలోకి తెస్తాం

- మండకశిక నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి

అమరాపురం,అక్టోబర్ 1,ప్రభాతవార్త:



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ

మండల పరిధిలోని వి అగ్రహారం.వలస గ్రామాల నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం రిలే నిరాహార దీక్షలు మరియు మేము సైతం బాబు కోసం అనే నినాధంతో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణి చేశారు.అనంతరం దీక్ష శిభిరంలో మాజి ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి సైకో పాలణను నడిపి అవినీతి మచ్చలేని మా నాయకుడు చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైలు పాలు చేశారని అయన పేర్కొన్నారు.రాష్ట్రంలో గత నాలుగున్నర సంవత్సరాలు పాలనలో ఏ ఒక్క అభివృద్ధి కూడా జరగలేదని ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.నేడు రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ముఖ్య మంత్రి మాజి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేయడం ద్వారా రాష్ట్రంలోనే గాక దేశవ్యాప్తంగా మరియు ప్రపంచ వ్యాప్తంగా ఐటి ఉద్యోగులు,తెలుగు ప్రజలు ఉద్యమాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రం జరుగుతున్న అవినీతి ప్రజలు గమనిస్తూన్నారని రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ అవినితి జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని చేయని నేరానికి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారని ఇది ఏ మాత్రం సబబు కాదని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విచ్చేసిన నాయకులకు ఘన స్వాగతం పలికారు.ఇందులో మండల కన్వీనర్ గణేష్,జిల్లా కార్యదర్శి నరసింహామూర్తి,మాజి కన్వీనర్ శివ రుద్రప్ప,టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్ కుమార్,టిడిపి పంచాయతీ అధ్యక్షుడు నగేష్,నిరంజన్,సర్పంచ్ ధనుంజయ,రాధాకృష్ణ,డాక్టర్ కృష్ణమూర్తి,మల్లికార్జున,జై కుమార్,మైనార్టీ నాయకుడు దాదా పీర్,రఘు,నాగోనపల్లి మంజునాథ్,చంద్రశేఖర్ గౌడ్,మాజి ఎంపిపి రామిరెడ్డి,చెన్నప్ప,నాగరాజు,చిక్కే గౌడ,హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయా గ్రామాల్లో గ్రామ దేవతలకు విశేష పూజా కిర్యక్రమాలు నిర్వహించారు.

### మడకశిర ఇంచార్జ్ సమక్షంలో టిడిపిలోకి చేరిక




టిడిపిలో చేరిన వైకాపా నాయకులు

మండల పరిధిలో వి అగ్రహారం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు నటరాజ్,చంద్రప్ప, శివన్నలు,మాజీ ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో ఆదివారం చేరారు.వి.అగ్రహారం గ్రామం నందు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా జరిగిన రిలే నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్సీ పాల్గొన్నారు.ఈ సందర్బంగా స్థానిక నాయకులు మండల కన్వీనర్ గణేష్,జిల్లా కార్యదర్శి నరసింహామూర్తి,మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప.టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్ కుమార్,డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కృష్ణమూర్తి,మాజి అధికారి మల్లికార్జున,సర్పంచ్ ధనుంజయ,రాధాకృష్ణ,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నాగొనిపల్లి మంజునాథ్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్,నిరంజన్,మాజి ఎంపిపి రామిరెడ్డి,ఉపాధ్యక్షుడు రఘు,మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీనెట్టికంటుని హుండీల దోపిడి పట్ల " ఆర్‌జెసి" విచారణ

- దోపిడిలో " అసలు దోషులు పట్టుబడేనా "..." శిక్షార్హులుగా గుర్తింపగలరా "....?- సెక్యూరిటీ ఏజెన్సీ రద్దు చర్యలుగా సిఫార్సుకు " ఆర్‌జెసి " నిర్ణయం- గతంలో అవినీతి అక్రమాలతో దొరికినా దొరలుగా విధులు..? రాష్ట్ర దేవాదాయశాఖ న్యాయవిచారణ పట్ల ప్రశ్నార్థకం....? - శ్రీవారి ఆదాయం గండిలో ప్రస్తుతం దొరికిన దొంగలు ఇరువురు... దొరకని దొంగలు ఎందరు...? - దోపిడీ సంఘటనపై దేవస్థానం అధికారులు, సిబ్బందిపై పోలీసుల ప్రత్యేక విచారణ - ఆర్‌జెసి విచారణ అనంతరం సెలవుపై వెళ్లిన దేవస్థానం కార్యనిర్వహణాధికారి...







దోపిడికి గురైన హుండీలను పరిశీలిస్తున్న ఆర్‌జెసి అధికారుల బృందం.,పాత్రికేయుల సమావేశంలో ఆర్‌జెసి అధికారులు, స్థానిక అధికారులు, పలువురు పాలక మండలి సభ్యులు., ప్రభుత్వ చట్టనిభంధనల అతిక్రమణగా ఆర్‌జెసి విచారణలో పాల్గొన్న పాలక మండలి సభ్యుల భర్తలు.

గుంతకల్లు, అక్టోబర్ 01 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానం పరువు, ప్రతిష్టలకు భంగకరంగా వ్యవహరిస్తూ హిందూ సంస్కృతి సాంప్రదాయాల పద్దతులకు తిలోదకాలిస్తూ కేవలం ధనార్జనే లక్ష్యంగా విధుల నిర్వహణలో అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిన వైనంలో శ్రీవారికి భక్తాదులు సమర్పించుకున్న కానుకల హుండీలనే దోపిడీ పట్ల భక్తుల మనోభావాలను దెబ్బతోస్తోందన్నది నగ్నసత్యం. ఈక్రమంలోనే దేవాలయంలో పలువురు ఉద్యోగులు గతంలో అవినీతి, అక్రమాలకు పాల్పడి ఎసిపి అధికారులకు అడ్డంగా దొరికినా రాష్ట్ర దేవాదాయ శాఖ పుణ్యమాంటూ మరోమారుగా ఇదే కార్యాలయంలో ఉన్నత పదవులలో కొనసాగుతుండటం సిగ్గుచేటు, సదరు హుండీల దోపిడీలో దొరికిన దొంగలకు తెరచాటు దొంగలు దొరలుగా చెలామణి అవుతున్నారని స్థానికంగా పలువురు భక్తాదులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఆయా ఆరోపణల పట్ల ప్రస్తుత హుండీల దోపిడి విచారణలో దొంగకు దొంగయే సాక్ష్యం అన్న తీరులో ఎ-1 నిందితుడు ఇచ్చిన వాంగ్మూలం మేరకు ఆలయంలో విధులను నిర్వహిస్తున్న అధికారులను, సిబ్బందిని విచారణకు పోలీస్ యంత్రాంగం సిద్ధం చేసూ్తన్న తీరులో ప్రస్తుతం ఇఓ సెలవుపై వెళ్లినట్లు విశ్వసనీయ సమాచార ం . కాగా ఈనెల 17వ తేదీన జరిగిన హుండీలలో దోపిడీ చేసిన తీరు సిసి కెమెరా నిఘాలో అడ్డంగా దొరికిన వైనంలో గుట్టుగా నిందితులైన దోపిడీదారులను రక్షించేయత్నా సాగుతున్నట్లు సమాచారం. కాగా హుండీల దోపిడి తదుపరి శ్రీవారి ఆదాయంగా హుండీల లెక్కింపు కార్యక్ర మం చేపట్టగా గత యేడాది శ్రావణమాసంలో హుండీల ఆదాయం లెక్కింపులో కొంతమేర మాత్రమే తక్కువకాకుండా రావడంతో దేవస్థానం అధికారులు ఊపిరి పీల్చుకున్నారని, లేనిపక్షంలో వారిలో ఆనందం కరువయ్యేదని స్థానికంగా పలువురు తమ తమ అభిప్రాయాలుగా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా సదరు హుండీల దోపిడిలో పోలీసులు కేసుల నమోదుతో ఇరువురి ని ందితులను అరెస్ట్ చేయగా అందులో ఒకరు అర్చకుడు అమాయకుడని స్థానికుల కథనం కాగా మరొకరు గతంలో (2005లో) దేవాలయం ప్రాంగణంలో ఓ మహిళ మెడలో బంగారు చైన్ చోరీ కేసులో నేరం రుజువుతో శిక్ష అనుభవించిన నేరగాడుగా పోలీసులు గుర్తింపు ఉంది. కాని అతని ఉద్యోగ విధుల నిర్వహణ నియామకంలో గతంలో వారి వారి నేరాల పట్ల పోలీస్ విచారణ లేమిగా దేవాదాయశాఖ నిద్రమత్తులో ఉందనడా నికి తార్కాణంగా అతని ఉద్యోగ అర్హత తార్కా ణం. ఈక్రమంలోనే " దొంగ చేతికి తాళాలు "అన్న తీరులో హుండీల దోపిడీలో సదరు దొంగ కు తాళాలు అప్పగించిన వైనం దృష్టిలో పెట్టుకుని అందుకు భాధ్యులైన ఆయా అధికారులపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలని స్థానికంగా గుసగుసలు వినిపిసు ్తండటం గమనార్హం, ప్రస్తుతం హుండీల దోపిడీపై ఎట్టకేలకు రాష్ట్ర దేవాదాయశాఖ స్పందించి విచారణకు గాను విచ్చేసిన ఆర్‌జెసి అధికారుల బృందం వారు పాత్రికేయుల సమావేశంలో తాము కేవలం హుండీల దోపిడిపై విచారణకు వచ్చామని, సంఘటనపై సిసి కెమెరాల నిఘాను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికల తయారీతో దేవాదాయశాఖ కమీషనర్‌కు అందచేస్తామన్నారు. మీకు ఏదేని అనుమానాలుంటే స్థానిక ఇఓ అధికారిను ప్రశ్నించాలంటూ వారి వివరణను దాటవేసే విదంగా పేర్కొంటుండటం ప్రస్తుతం సదరు దోపిడి సంఘటనలో తిరుపతి ఆర్‌జెసి అధికారిగా కె.విజయసాగర్‌బాబు, కర్నూలు కార్యాలయం డిసి పట్టం గురుప్రసాద్, ఆర్‌జెసి కార్యాలయం సూపరింటెండెంట్ మల్లికార్జున బృందం విచారణ చేపట్టారు. వారి విచారణ పట్ల దోషులు గుర్తింపబడినా శిక్షలు కష్టతరమని, ప్రశ్నార్థకమే అంటూ స్థానికులు కథనాలుగా పేర్కొంటున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ ప్రత్యక్షంగాను, సిబిఐ అధికార బృందంచే విచారణాధికారులుగా దేవాలయంను సందర్శించాలని, వారి పర్యవేక్షణలో దేవాలయం లొసుగులు బహిర్గతమయ్యేందుకు వీలుంటుందని, తెరవెనుక భాగోతాలులో అసలు దోషులు, నిందితులు పట్టుబడితే కాని దేవాలయం పరువుతో పాటు శ్రీవారి ప్రతిష్టకు భంగకరం కాకుండా చర్యలు తీసుకుంటే హిందూ సాంప్రదాయాల అమలుకు మార్గం సుగమం అవుతుందని భక్తాదులు బహిరంగంగా పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఆర్‌జెసి అధికారుల విచారణలో భాగంగా దేవాలయ పాలక మండలి సభ్యులలో మహిళల ప్రాధాన్యత కల్పించిన ప్రభుత్వ చట్టనిభంధనలను అతిక్రమణగా వారి భర్తలు హాజరు కావడం గమనార్హం. ఈక్రమంలోనే ఆలయంలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతలపై వేతనాల చెల్లింపులలో జరిగిన తప్పిదాలను వివరిసూ్త సిపిఎం పార్టీ సభ్యులు ఓ వినతిపత్రంను అందచేశారు. అలాగే సిపిఐ శ్రేణులు, విహెచ్‌పి, భజరంగ్‌దళ్ సభ్యులు దేవాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలుపై వారికి విపులంగా వివరిసూ్త భాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

-మున్సిపల్ కమీషనర్ రవి




విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కమీషనర్ రవి

**తాడిపత్రి అర్బన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని మున్సిపల్ కమీషనర్ జి.రవి పేర్కొన్నారు. ఏక్ తారీక్, ఏక్ గంట స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం నుండి శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది విద్యావేత్తలు వైఎస్ఆర్ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసి డిపో ఆవరణలో శ్రీసరస్వతి విద్యామందిరం, వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజ్మెంట్, విద్యార్థులు పాల్గొని స్వచ్ఛతా ప్రతిజ్ఞ ద్వారా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మెప్మా సిఒలు ఉమా, జీలన్, కృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన సాయిప్రతాప్‌రెడ్డి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

పట్టణంలోని పోలీసుస్టేషన్ సర్కిల్‌లో దెబ్బతిన్న రోడ్డు మరమ్మతు పనులను ఆదివారం యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా దెబ్బతిన్న రోడ్డుకు వెంటనే మరమ్మతుపనులు చేపట్టాలని ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



పరిసరాలను శుభ్రం చేస్తున్న బిజెపి నాయకులు

పట్టణంలోని మున్సిపల్ పార్కులో ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో కలిసి స్వచ ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని దేశ ప్రజలు ఒక గంటపాటు తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్న పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పివి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రెండు రోజుల పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా వుంచుకుని ఆరోగ్యంగా వుండాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తాడిపత్రి నియోజకవర్గం కన్వీనర్ చవ్వా రంగనాథరెడ్డి, బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనేయులు, ఒబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

# నిఖా వేడుకకు హాజరైన సాయిప్రతాప్‌రెడ్డి



వరునితో సాయిప్రతాప్‌రెడ్డి, రమేష్‌రెడ్డి

**తాడిపత్రి అర్బన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

పట్టణంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన నిఖా వేడుకకు యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డితో పాటు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వరునికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వడ్డెర కార్మిక సంఘం ఏర్పాటు

**యాడికి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని శ్రీగౌరీశంకరుల ఆలయం ఆవరణలో ఆదివారం వడ్డెర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు మంజుల వెంకటేష్ తెలిపారు. కార్యదర్శిగా శివశంకర్, ఉపాధ్యక్షులుగా రంగస్వామి, గౌరవాధ్యక్షులుగా శ్రీనివాసులు, కోశాధికారిగా మల్లికార్జున, కార్యదర్శిగా మంజుల రామాంజనేయులు, నాగరాజులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి అధ్యక్షులు మంజుల వెంకటేష్ మాట్లాడుతూ వడ్డెర కార్మికుల సమస్యల పరిష్కారం గురించి చర్చించారు. వడ్డెర కార్మికుల ఐక్యతకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం కార్మికులు పాల్గొన్నారు.



కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న మంజుల వెంకటేష్

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ శివారులోని ఆటోనగర్ సమీపంలో వున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిప్లొమో కోర్సుల్లో ఖాళీగా వున్న సీట్ల భర్తీకి ఈ నెల 3వతేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శైలేంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వతరగతి ఉతీ ్ర్ణత సాధించిన విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఏపి పాలీసెట్ అర్హత పొందిన లేదా అర్హత పొందని విద్యార్థులు, పాలీసెట్ రాయని వారు కూడా ఈ స్పాట్ అడ్మిషన్లలో పాల్గొనవచ్చన్నారు. కావునా అర్హత కలిగిన విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లు అయిన 10వతరగతి మార్క్‌లిస్టు, ఎస్ఎస్‌సి టిసి, కులధృవీకరణ, 4 నుండి 10 వరకు స్టడీ సర్టిఫికెట్లతో ఈ నెల 3వతేదీ స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగే స్పాట్ అడ్మిషన్లలో పాల్గొనవచ్చన్నారు. ఈ స్పాట్ అడ్మిషన్లలో సీటు పొందిన విద్యార్థులు వెంటనే 4700 రూపాయల కళాశాల ఫీజు, కౌన్సెలింగ్ ఫీజు చెల్లి ంచాల్సి వుంటుందన్నారు. మరింత సమాచారం కొరకు కౌన్సిలింగ్ ఇన్‌చార్జ్ 9493773778ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

-కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని యర్రగుంటపల్లిలో గ్రామంలో ఆదివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫించన్లు అందుతున్నాయా అని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్థిక చేయూత

**యాడికి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



విద్యార్థులకు నగదు అందచేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

మండల కేంద్రంలోని ఏపి వడ్డెర కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం కార్మికుల సమావేశ మైనట్లు అధ్యక్షులు దేరంగుల నాగసాగర్ తెలిపారు. యాడికి గ్రామంలో వడ్డె రాజగోపాల్, వెంకట లక్ష్మిల కుమారుడు, కుమార్తె ఎంబిబిఎస్ సీటు సాధించడం జరిగిందని, వడ్డెర కులానికి వన్నె తెచ్చినటువంటి ఈ విద్యార్థులకు ఏపి వడ్డెర కార్మిక సంక్షేమ సంఘం సభ్యులు 16 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. వారు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఏపి వడ్డెర కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేరంగుల నాగశేఖర్, మధురాజు, మండల అధ్యక్షులు వల్లెపు రాము, మండల ఉపాధ్యక్షులు గోగుల లక్ష్మయ్య, మొక్కల రవి, గోగుల నాగరాజు, మంజుల శివ, దేరంగుల దాసు, రాంబాబు, శ్రీకాంత్, మహేష్, మంజుల శ్రీనివాసులు, మొక్కల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ..మహిళ మృతి



భార్య మృతదేహం పక్కన భర్త తిరుమలరెడ్డి, ప్రమాదానికి గురైన ద్విచక్రవాహనం

**పెద్దవడగూరు(తాడిపత్రి),అక్టోబరు1,ప్రభాతవార్త**

పెద్దవడుగూరు మండలం అప్పేచెర్ల రోడ్డు వద్ద ఆదివారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. యాడికి మండలం దైవాలమడుగుకు చెందిన స్టోరు డీలరు తిరుమలరెడ్డి తన భార్య సుమలతతో కలసి అనంతపురం సమీపంలోని భార్య స్వగ్రామమైన ప్రసన్నాయపల్లికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అనంతపురంలో చదువుతున్న కొడుకును పరామర్శించి సాయంత్రం బయలుదేరి దైవాలమడుగుకు వస్తుండగా అప్పేచెర్ల బస్టాప్ వద్దకు చేరుకోగానే రాయలచెరువు వైపు నుంచి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో సుమలత(45) సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది. స్వల్పగాయాలతో బయట పడిన తిరుమలరెడ్డి కళ్లెదుటే కట్టుకున్న భార్య ప్రాణాలు కోల్పోవడంతో దిగ్భ్రాంతికి గురయ్యాడు. సమాచార మందుకున్న దైవాలమడుగు గ్రామస్థులు, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. వీరికి బీటెక్, ఇంటర్ చదివే ఇద్దరు కుమార్తెలు, పదో తరగతి చదువుతున్న ఒక కుమారుడు ఉన్నారు. తిరుమలరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మైనార్టీ సెల్ కార్యదర్శి ఇర్షాద్ టిడిపికి చేస్తున్న సేవలను గుర్తిస్తూ అభినందనలు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 1, ప్రభాతవార్త**



నారా లోకేష్‌తో ఇర్షాద్

తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం మన టిడిపి యాప్‌ను యాక్టివ్‌గా వినియోగిస్తూ ఒక డిజిటల్ సైనికుడిగా శ్రమిస్తున్న నియోజకవర్గ మైనార్టీ సెల్ కార్యదర్శి గండికోట ఇర్షాద్ సేవలను గుర్తిస్తూ ఆదివారం ఆ పార్టీ కేంద్ర కార్యాలయ వర్గాలు హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు. ప్రతి రోజూ పార్టీకి సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు చేరవేస్తూ యాప్ ద్వారా అవగాహన కలిగిస్తూ 10 వేల పాయింట్లు సాధించడం గర్వించదగ్గ విషయం. మీ కృషికి టిడిపి ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటుందని మీరు ఇదే చొరవతో ఇక ముందు కూడా యాప్ వినియోగం అందరికి స్ఫూర్తిగా నిలవాలని మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని అకాంక్షిస్తూ అభినందన లేఖ పంపినట్లు ఇర్షాద్ తెలియచేశారు.

# స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న లయన్స్‌క్లబ్ సభ్యులు

**యాడికి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు రాయలచెరువులోని రైల్వే స్టేషన్‌లో లయన్స్‌క్లబ్, లియో క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క ్లబ్ అధ్యక్షులు రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ గాంధీ జయంతి ముందు రోజు ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా వుందన్నారు. అదేవిధంగా రాయలచెరువు రైల్వే స్టేషన్‌లో ఎగ్మోర్, ధర్మవరం రైళ్లను ఆపాలని స్టేషన్‌మాస్టర్‌కు విన్నవించారు. ఈ కార్య క్రమంలో లయన్స్‌క్లబ్, లియోక్లబ్ సభ్యులు, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ ఫైనల్

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

పుట్టపర్తి నియోజవకర్గ వైసిపి మాజీ సమన్వయకర్త, సిఈసీ సభ్యులు డాక్టర్ కొత్తకోట సోమశేఖర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు ఫైనల్ చేరుకున్నాయి. నేడు(సోమవారం) బాబ్జాన్ ఎలవెన్స్ వర్సెస్ కొండకమర్ల జట్ల వైఎస్సార్ సర్కిల్ సమీపంలోని మైదానంలో ఉదయం 9 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతున్నట్లు నిర్వాహకులు సామల మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, బాబ్జాన్, వీర, జగదీష్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు విశిష్ట అథితిగా కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి తనయుడు వైసిపి యువనాయకుడు కొత్తకోట చక్రధర్‌రెడ్డి హాజరవుతారని వారు తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం - ఆరోగ్యాన్ని కాపాడుకుందాం...

- సర్పంచ్ పంచరత్నమ్మ

**నల్లచెరువు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



కెజిబివి స్కూల్ నందు నేలపై రంగుల మట్టితో భారతదేశ చిత్రపటాన్ని రూపుదిద్ది స్కూల్ విద్యార్థులు

మండల కేంద్రంలోని స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీధులలో వీధులలో చెత్తా చెదారం ఏరవేసి శుభ్రపరిచారు. అదేవిధంగా కెజిబివి స్కూల్ నందు భారతదేశ చిత్రపటాన్ని నేలపై రూపు దిద్ది స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ధీటుగా మన భారతదేశం అంతటా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న తరుణంలో స్వచ్ఛత హి కార్యక్రమం నిర్వహించారు. స్కూల్‌కు ఇరువైపున పరిసరాలు పరిశుభ్రంగా శుభ్రపరిచారు. కేజి బివి సిబ్బందితో పాటు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతికి ముగుస్తుందని, ప్రజలందరికి ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చరెత్తా, చెదారం ఎక్కడ పడితే అక్క వెయ్యరాదని, ప్రతి వీధులలో చెత్తా, చెదారం ఎక్కడ పడితే అక్కడ వెయ్యరాదని, ప్రతి వీధులలో చెత్త తొట్టెలు ఏర్పాటు చేస్తామన్నారు. గాంధిజీ కలలు కన్న చెత్తలేని స్వచ్ఛ గ్రామాల తయారీ సంకల్పంతో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శకుంతల,పంచాయతీ సెక్రటరీ వసుంధర, రీసోర్స్ కో-ఆర్డినేటర్ విశ్వేశ్వర, వెల్ఫేర్ అసిస్టెంట్ నూరుద్దీన్,ఫయాజ్, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, స్వచ్ఛ కార్మికులు, పాల్గొన్నారు.



స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

# స్వచ్ఛ భారత్‌పై ప్రజలకు అవగాహన

**నంబులపూలకుంట, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



మొక్కలు నాటుతున్న హాస్టల్ వార్డెన్

మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు బృందం కస్తూర్బా గాంధీ పాఠశాల నుంచి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వరకు స్వచ్ఛ భారత్‌లో భాగంగా దారి నుండి ఉండే చెత్తా, చెదారం స్వీకరించి చెత్తబుట్టలు వేయడం ద్వారా స్వచ్ఛ భారత్ అంటే ఏమిటని మండల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో ఉండే బిసి హాస్టల్ వార్డెన్ మండల కేంద్రంలో ఉండే వైకుంఠ నారాయణ దేవస్థానం పరిధిలో ఉండే అడవి ప్రాం తంలో కొన్ని ఆయుర్వేదిక్ వృక్షాలు, ఫ్రూట్స్‌కు సంబంధించిన విద్యార్థులు కలిసి చెట్లు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రతి వ్యక్తి ఒక వృక్షం నాటినట్లు అయితే రాబోవు విపత్తులను నివారించడం, భవిష్యత్ తరాలకి వృక్షాలు నాటడం ఎంతో మంచిదని వార్డెన్ ఆంజనేయులు తెలిపారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్సీపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

అధికార పార్టీ ప్రభుత్వం పలు రకాలుగా గృహ వినియోగదారులపై పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణం ఉపసంహరించుకోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ డివిజన్ కార్యదర్శి మున్నా డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మున్నా నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక ఒక చేత్తో బటన్ నొక్కి సంక్షేమ పథకాలను ఏ విధంగా అయితే విడుదల చేస్తున్నారో అదే విధంగా మరసుటి దినం ప్రజలపై పలు రకాలుగా చార్జీలు పెంచి మరో చేత్తో లాగేసుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌ల పెరిగి సతమతవుతుంటే మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందాన విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యులపై పెనుభారం మోపుతున్నా రన్నారు. గతంలో ఏ ప్రభుత్వం పెంచని విధంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. అంతే కాకుండా రైతు సంక్షేమం పేరిటి అధికారంలోకి రైతులకు మొండి చేయిచూపారన్నారు. వ్యవసాయ మోటార్లుకు మీటర్లు బిగించి రైతులకు ఉరితాళ్లు బిగించేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. పక్కరాష్ట్రం తెలంగాణాలో వ్యసాయ మోటార్లకు మీటర్లు బిగించడాన్ని కేసిఆర్ వ్యతిరేకిస్తే జగన్ మాత్రం మీటర్లు బిగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా రన్నారు. మోటార్లకు మీటర్లు బిగించడాన్ని ఆర్సీపి తీవ్రంగా ఖండిస్తోందన్నారు. తక్షణం ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఉపసంహరించు కోకపోతే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి శశికుమార్, విద్యార్థి సంఘం నాయకులు కుమార్, ఆనంద్, వరప్రసాద్, హరీష్, కనకలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకంపై విధ్యార్థులకు అవగాహన

**నంబులపూలకుంట, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

ఏక్ తారిఖీ ఎక్ గంటా కార్యక్రమంలో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎనపికుంట నందు శ్రమదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా పాఠశాల పరిసరాలలో ఉన్న చెత్తను ఏరి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, భోధ నేతర సిబ్బంది, విద్యార్థినులతో కలిసి శ్రమదానంలో పాల్గొనడం జరిగింది. ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, వంట గది మరియు కార్యాలయ గదులను విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది కలిసి శుభ్రపరచడం జరిగింది. చివరగా ర్యాలీని నిర్వహించి పాఠశాల నుండి బస్టాండ్ సర్కిల్ వరకు విద్యార్తినీలు నినాదాలంతో పరిశుభ్రత, ఆవశ్యకత గురించి ప్రజలలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు యం. సునితకుమారి, విద్యార్థినీలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రారంభం

**నంబులపూలకుంట, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

భారత దేశ ప్రదాని నరేంద్రమోదీ సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి మైనార్టీ అధ్యక్షులు షేక్ బాజీ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా మైనార్టీ మోర్చా జనరల్ సెక్రటరీ షేక్ బాబ్‌జాన్‌లు నంబులపూలకుంట మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. కదిరి - రాయచోటి ప్రదాన రహదారి చెరువు కట్టపై స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాబ్‌జన్ తన సొంత నిధులతో నిర్వహించారు.

# స్వచ్ఛతా హీ సేవా కార్యక్రంలో పాల్గొన్న బిజెపి నాయకులు



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**కదిరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ఆదివారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు. పరిసరాలను పరిశభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేపార్థసారధి, నాయకులు తలుపుల గంగాధర్, వజ్రభాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బిఎల్.ఆంజినేయులు, జెట్టి ఆంజినేయులు, హరినాథ్‌నాయుడు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్‌తోనే దేశం అభివృద్ధి



స్వచ్ఛభారత్‌తో పాల్గొన్న బిజెపి నాయకులు

**ముదిగుబ్బ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

స్వచ్ఛభారత్‌తోనే దేశం తో పాటు గ్రామాల అభి వృద్ధి జరుగుతుందని త ద్వారా దేశం అన్ని విధా లుగా అభివృద్ధి చెందు తుందని బిజెపి నాయకులు సోముల ప్రకాష్ పేర్కొ న్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు రాజధాని స్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఆదివారం బిజెపి నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర ్భంగా మండల కేంద్రంలోని ముదిగుబ ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోముల ప్రకాష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు స్వచ్ఛభారత్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలోని ముళ్లచెట్లు, చిత్తు పేపర్లు, పరిసరాలను శుభ్రం చేసి రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పసుపులేటి వెంకటేష్, సూర్యనారాయణ, చాంద్‌బాష, పెద్దపుల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రకు స్వాగతం పలికిన టిడిపి నాయకులు

**అమడగూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అ క్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం మహమ్మదాబాద్ క్రాస్ నుండి తిరుమలకు కాలినడకన పాదయాత్ర చేస్తున్న వాటిరి అమడగూరు మండల సరిహద్దులో టిడిపి నాయకులు ఆదివారం స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అమడగూరు మండల టిడిపి నాయకులు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు, సర్పంచు నాగేంద్ర, ఎంపిటిసి శ్రీనివాసులు, ఐటిడిపి శ్రీనివాసులు, ఆంజనేయులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రమేష్, బాలకృష్ణ, కొక్కంటి క్రాస్ నాయకులు మల్లిరాయల్, సొంపాలెం నాగభూషణంలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం



వృద్ధులను సన్మానిస్తున్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటరెడ్డి వృద్ధులైన సుబ్బన్న, చెంగల్లి గంగులప్పలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ నేటి యువత రేపటి వృద్ధులు వృద్ధాప్యంలో వారి బతుకులు శాపంగా మారకూడదని పెద్దవారిని గౌరవిద్దామని చివరి రోజుల్లో వారికి తోడుగా వుందామని సూచించారు. ఈ కార్య క్రమంలో ఆర్ఐ ఈశ్వరయ్య, విఆర్ఎ శివరామిరెడ్డి, మంజునాథ, సిబ్బంది పాల్గొన్నారు.

# మేము సైతం పల్లెకు తోడుగా

- పాదయాత్రలో పాలుపంచుకున్న ఓడిసి టిడిపి నాయకులు



పాదాయాత్రలో పల్లెతో టిడిపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

టిడిపి అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేపట్టిన పాదయాత్రలో ఓడిసి మండలం టిడిపి నాయకులు పల్లెకు తోడుగా నడిచారు. ఆదివారం పుట్టపర్తి మండలం నిడిమామిడి గ్రామం నుంచి గంటల మారెమ్మ దేవాలయం వరకూ పాదయాత్ర నిర్వహించారు. పల్లెకు సంఘీబావం తెలుపుతూ హిందూపురం పార్లమెంట్ తెలుగు రైతు సోషల్ మీడియా కోఆర్డినేట్ జాకీర్ అహమ్మద్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, జిల్లా బోయ సాధికార సమితి సభ్యులు కొండే ఈశ్వరయ్య, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి గంగాధర్, ఎగువ గంగిరెడ్డిపల్లి తెలుగుయువత నాయకుడు పూల వెంకటేష్‌లు పాల్గొన్నారు.



## ఎంతో బాధగా ఉంది.. అయినా 15మందికే ఛాన్స్

### మణికట్టు స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్‌లో స్థానం ఆశించిన యుజ్వేంద్రచాహల్‌కు నిరాశే ఎదురయింది. మణికట్టు మాంత్రికుడిగా చాహల్‌ను తీసుకుంటారని అంతా భావించినా కుల్‌దీప్ యాదవ్‌ను ప్రధాన స్పిన్నర్‌గా ఎంపికచేసింద. ఇపుడీ వరల్డ్‌కప్‌తోపాటు అంతకుముందు టి20 ప్రపంచకప్, 2021, టి20 ప్రపంచకప్ 2022లో కూడా చాహల్ ఆడలేకపోయాడు. ఇలామూడు ప్రపంచకప్‌ల్లో ఆడలేకపోవడం ఎంతో బాధగా ఉన్నా ఇదంతా సెలక్టర్ల నిర్ణయమేనని చాహల్ అన్నాడు.ప్రపంచకప్ కోసం బరిలోకి దిగాలంటే జట్టులో 15 మందికే ఛాన్స్ ఉంటుంది. ఎందుకంటే 17 లేదా 18 మందిని తీసుకోవడం ఉండదు. అయితే జట్టులో అవకాశం రానందుకు బాధగానే ఉంది. కానీ ఇలాంటి వాటితో బాధపడుతూ ఉండను. ఇది నేను లేని మూడో వరల్డ్‌కప్ అనిచెప్పాడు. జట్టులోస్థానంకోసం ఇతర స్పిన్నర్లతో పోటీపడను. నా బౌలింగ్‌ను అత్యుత్తమంగా సంధించేందుకే ప్రయత్నిస్తా. బాగా ఆడితే తప్పకుండా జట్టులోకి తీసుకుంటారని, తప్పకుండా ప్రతి ఒక్కరికీ సమయం వస్తుందని భవిష్యత్తులో వారిస్థానాన్ని భర్తీచేసే అవకాశం ఉంటుందన్నాడు. ప్రతిసారి సవాళ్లను ఎదుర్కోడం నాకిష్టమేనని ఇపుడు ప్రపంచకప్ జట్టులోని ఆటగాళ్లు అద్భుతంగా ఆడేవారేనని అన్నాడు. భారత్ విజయం సాధిస్తేచాలు. ఇదేమీ వ్యక్తిగతగేమ్‌కాదని, తాను జట్టులో ఉన్నా లేకపోయినా వారంతా నా సహోదరులేనన్నాడు. భారత్‌కే నేనే మద్దతు ఇస్తా. మళ్లీ తీవ్రంగా శ్రమించి జట్టులోకి వచ్చేందుకు కృషిచేస్తానని చాహల్ అన్నాడు. మాజీలు కూడా అనేకమంది చాహల్‌ను తీసుకుంటే బాగుండేదని వ్యాఖ్యలుచేసారు.

# ఒకేరోజు 2సార్లు పాక్ ఓటమి

## ఆసియాడ్‌లో చెలరేగుతున్న భారత ప్లేయర్లు



**హ్యాంగ్జౌ:** చైనా వేదికగాజరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్‌కు షూటింగ్‌లో మరో పతకం వచ్చింది. పురుషుల వ్యక్తిగత ట్రాప్ ఈవెంట్‌లో 32 ఏళ్ల షూటర్ కైనన్ చెనాయ్ కాంస్యపతకం సాధించాడు. ఈ ఈవెంట్ ఫైనల్‌లో 40కి 32 పాయింట్లుసాధించి కైనన్ మూడోప్లేస్‌లో నిలిచాడు. ఆతడికి కాంస్యం వచ్చింది. ఇదే ఈవెంట్‌లో మరో షూటర్ జొరావార్ సింగ్ సంధూ ఐదోస్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో జొరావర్ కేవలం 23/30 స్కోరు మాత్రమే సాధించాడు. ఇక మరో మ్యాచ్‌లో భారత స్క్వాష్ మిక్సెడ్ డబుల్స్‌జోడీ మరో విజయం సాధించింది. పాకిస్థాన్ జోడీతోజరిగిన మ్యాచ్‌ను కేవలం 11 నిమిషాల్లోనే భారత్ జోడీ విజయం సాధించింది. దీపికా పల్లికల్, హారీందర్‌పాల్ సంధూ ఇద్దరూ మంచి ఆటతీరును ప్రదర్శించారు.పాక్‌జోడీ మెహ్‌విష్ ఆలీ,నూర్‌జమాన్ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. కేవలం 11 నిమిషాలుమాత్రమే సాగిన ఈమ్యాచ్‌లో పల్లికల్, హారీందర్‌పాల్ ఇద్దరూ కూడా 11-4, 11-1 తేడాతో చిత్తుగా పాక్‌ను ఓడించారు. తర్వాతకాసేపటికే మరో మ్యాచ్‌లోకూడా పాక్‌ను ఓడించారు.స్క్వాష్‌లోనే జరిగిన మిక్సెడ్ డబుల్స్ విభాగంలో జరిగిన పూల్ డీమ్యాచ్‌లో భారత్‌కు చెందిన అనాహత్‌సింగ్, అభయ్‌సింగ్ చెలరేగారు. పాక్‌కు చెందిన సదియాగుల్, ఫర్హాన్ జమాన్‌పై భారత్‌జోడీ11-3, 11-2 తేడాతో విజయంసాధించింది. దీనితో స్క్వాష్‌లో భారత్ ఒకేరోజు రెండుసార్లు పాక్‌ను ఓడించినట్లయింది. ఇక బాక్సింగ్‌లో 2022 వరల్డ్‌ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలిచిన జాస్మిన్‌లంబోరియా తడబడింది. 60 కిలోల విభాగంలో పోటీపడిన ఆమె ఉత్తరకొరియా బాక్సర్‌చేతిలో పరాజయం పాలయింది. దీనితో ఆమె ఆసియా క్రీడలనుంచి నిష్క్రమించింది. మరో మహిళా బాక్సర్‌ప్రవీణ్ ఈ పోటీల్లో రాణించింది. 57 కిలోల విభాగంలో ఉజ్బెకిస్తాన్ బాక్సర్‌నోడించి సెమీఫైనల్స్‌లో అడుగుపెట్టింది. దీనితో బాక్సింగ్‌లో భారత్‌కు మరో మెడల్ ఖాయమైంది.



# హాకీలో పాక్‌పై భారత్ గెలుపు

**హ్యాంగ్జౌ:** చైనాలోజరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత హాకీజట్టు చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో పోటీపడి గెలిచింది. భారత్ జట్టు 10-2 తేడాతో ఘనవిజయం సాధించింది. ఇదే పోటీల్లో పాల్గొనేందుకు భారత క్రికెట్‌జట్టుకూడా హ్యాంగ్‌జౌ చేరుకుంది. భారత హాకీ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఏకంగా నాలుగు గోల్స్‌చేసి జట్టును నడిపించాడు.

ఆతనితోపాటు మన్‌దీప్‌సింగ్, సుమిత్ వరుణ్‌కుమార్,షంషేర్‌సింగ్, లలిత్‌కుమార్ ఉపాధ్యాయ కూడా గోల్స్‌చేసారు. బదులుగా పాకిస్తాన్ కేవలం రెండుగోల్స్ మాత్రమే చేయగలిగింది. దీనితో భారత హాకీ టీమ్ మ్యాచ్ ఆడుతుండగా క్రికెట్‌టీమ్ మొత్తం స్టాండ్స్‌లో కూర్చుని హాకీ టీమ్‌ను చీర్‌చేసింది.,ఈ మ్యాచ్‌కోసం భారత క్రికెట్‌జట్టుసభ్యులు ప్రేక్షకులుగా కూర్చుని హాకీటీమ్‌ను ప్రోత్సహించారు.



## ఆసియాడ్‌లో మరో రెండు స్వర్ణాలు

**హ్యాంగ్జౌ:** ఆసియా క్రీడల్లో భారత్‌మరో రెండు స్వర్ణాలను కైవసంచేసుకుంది. మూడువేలమీటర్ల స్టీపుల్‌ఛేజ్, షాట్‌పుట్ విభాగాల్లో రెండు బంగారుపతకాలు వచ్చాయి. స్టీపుల్‌ఛేజ్ 3వేలమీటర్ల రేసులో అవినాశ్ సాబ్లే విజయం సాధించాడబు. ఇక షాట్‌పుట్‌లో భారతబాహుబలి తేజిందర్ పాల్‌సింగ్ తూర్ స్వర్ణం నెగ్గాడు. అందరికంటే ఎక్కువగా 20.36 మీటర్లు విసిరి విజేతగా నిలతిచాడు. అంతకుముందు హైదరాబాదీ బాక్సర్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో కాంస్యంతో నిలిచింది. పురుషుల 50 మీటర్లట్రాప్ ఈవెంట్‌లో భారత్ కాంస్యం నెగ్గింది. మహిళల 1500 మీటర్ల ఫైనల్‌లోహర్మిలన్ రజతంతో నిలిచింది. పురుషుల 1500 మీటర్ల ఫైనల్‌లో అజయ్‌రజతం, జిన్సన్ జాన్సన్ కాంస్యంతో సత్తాచాటారు. ఇప్పటివరకూ మొత్తం 48 పతకాలను భారత క్రీడాకాలరు సాధించిన సంగతి తెలిసిందే.

## వన్డే వరల్డ్‌కప్‌లో వికెట్ల వీరులు ఎక్కువే!



**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు కూడా ఎక్కువ మందే ఉన్నారు. ఈలిస్ట్‌లో ఆసీస్ పేస్ దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాట్ మొదటిస్థానంలోఉన్నాడు. మెక్‌గ్రాట్ పదేళ్లకాలంలో 39 వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడి 71 వికెట్లు తీసాడు. ఇందులో రెండు ఐదు వికెట్లు రికార్డుకూడా ఉంది. వరల్డ్‌కప్‌లో మెక్‌గ్రాత్ అత్యుత్తమ గణాంకాలు 15/7గా ఉన్నాయి. ఇక స్పిన్ లెజెండ్, శ్రీలంక మాజీ బౌలర్ ముత్తయ్య మురళీధరన్ రెండోస్థానంలో ఉన్నాడు. 1996నుంచి 2011 మధ్యలో 40 మ్యాచ్‌ల్లో 68 వికెట్లుతీసాడు. వీటిలో నాలుగు వికెట్ల రికార్డుకూడా ఉంది. మురళ మంచి రికార్డు ఇ/19గా ఉంది. మూడోస్థానంలో శ్రీలంకమాజీ పేసర్ లసిత్‌మలింగ్ నిలిచాడు. 2007-2019మధ్యలో 29 మ్యాచ్‌ల్లో 56 వికెట్లుతీసాడు. వీటిలో నాలుగు వికెట్లు రికార్డుకూడా ఉంది. మరోసారి ఐదు వికెట్లుసాధించాడు. మలింగ రికార్డు 38/6గా ఉంది.మలింగ తర్వాత పాక్ పేస్ లెజెండ్ వసీమ్ అక్రమ్: నిలిచాడు. 1987-2003 మధ్యలో 38 మ్యాచ్‌ల్లో 55 వికెట్లు తీసారు. ఇందులో రెండు నాలుగు వికెట్లు ఘనతలు ఓ ఐదు వికెట్ల ఘనత ఉన్నాయి. ప్రపంచకప్‌లో అక్రమ్ మంచి గణాంకాలు 5/28గా ఉన్నాయి. ఇక భారత బౌలర్ జహీర్‌ఖాన్ ఏడోస్థానంలోఉన్నాడు. జహీర్ 2003-2011మధ్యలో 23 మ్యాచ్‌ల్లో 44 వికెట్లుతీసాడు. వాటిలో ఒకేసారి నాలుగువికెట్లు రికార్డుకూడా ఉంది. జహీర్ సగటు 4/42గా ఉంది. ప్రస్తుతం క్రికెట్‌లో కొనసాగుతున్న ఆసీస్ పేసర్‌మెచెల్‌స్టార్క్ 18 మ్యాచ్‌ల్లో 49 వికెట్లుతీసాడు. ఐదోస్థానంలో కివీస్ స్పీడ్‌గన్ ట్రెంట్ డబౌల్ట్ 19 మ్యాచ్‌ల్లో 39 వికెట్లు తీసాడు. పదోస్థానంలో నిలిచాడు. ఇదిలా ఉంటే ఈనెల ఐదవ తేదీనుంచి ప్రపంచకప్ స్టార్ట్ అవుతోంది.



# గోల్ఫ్‌లో అదితికి రజతం

**హ్యాంగ్జౌ:** ఆసియా క్రీడల్లో భారత్ ఖాతాలోకి మరో మూడు పతకాలుచేరాయి. షూటింగ్‌లోరెండు, గోల్ఫ్‌లో ఒక పతకం టీమిండియా సొంతం అయింది. భారత గోల్ఫ్ క్రీడలో తొలిసారి ఒక మహిళ పతకం సాధించింది. మహిళల వ్యక్తిగత విభాగంలో అదితి అశోక్‌రజతపతకం సాధించింది. ఆసియాక్రీడల్లో గోల్ఫ్‌లో పతకం గెలిచిన తొలి భారతీయ వమిళగా ఆమె చరిత్రసృష్టించింది. పురుషులట్రాప్ టీమ్ ఈవెంట్‌లో చెనాయ్, జొరావర్‌సింగ్; పృథ్వీరాజ్‌బృందం పసిడిని గెలుచుకుంది. మహిళల ట్రాప్‌టీమ్ విభాగంలో మనీషా ప్రీతి, రాజేశ్వరిజట్టు రజతం సాధించింది.ఇప్పటివరకూ భారత్ పతకాలు 41కి పెరిగాయి. 11 స్వర్ణపతకాలు, 16 రజతాలు, 14 కాంస్యపతకాలున్నాయి. వీటిలో ఒక్క షూటింగ్‌లోనే 21 పతకాలు లభించాయి. ఇకపై స్టార్ బాక్సర్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో సెమీస్‌లో తలపడుతోంది. బ్యాడ్మింటన్‌టీమ్ విభాగంలో భారత్‌ఫైనల్‌కు చేరింది. చైనాతో గోల్డ్ కోసం తలపడుతోంది. లాంగ్‌జంప్‌లోమురళీ శ్రీశంకర్ ఫైనల్ చేరాడు

# పుంజుకుంటున్న రిటైల్ రంగం

**ముంబై, అక్టోబరు 1:** కరోనా మహమ్మారి ప్రభావం రిటైల్ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపించింది. దీంతో షాపింగ్ మాల్స్ విలవిల్లాడిపోయాయి. ఆన్‌లైన్ కొనుగోళ్ల వృద్ధి చూశాక ఇక ఆఫ్‌లైన్ లోని రిటైల్ రంగం కోలుకోవడం కష్టమేమో



అనిపించింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కరోనా ప్రభావం నుంచి షాపింగ్ మాల్స్ శరవేగంగా కోలుకున్నాయి. మాల్స్‌లోని రిటైల్ దుకాణాలలో కొనుగోలుదారుల సందడి, మల్టీప్లెక్స్‌లలో వీక్షకుల తాకిడి పెరగడంతో మాల్స్ నిర్వాహకులలో కొత్త ఉత్సాహం నెలకొంది. మరోవైపు దేశవ్యాప్తంగా కొత్త షాపింగ్ మాల్స్ వస్తున్నాయి. షాపింగ్ మాల్స్, హైస్ట్రీట్‌లలో వాణిజ్య కార్యకలాపాలు పెరిగాయి. ఈ యేడాది ప్రథమార్థంలో హైదరాబాద్‌లో రిటైల్ లీజులు 137శాతం పెరిగాయని నివేదిక వెల్లడించింది. అయితే రిటైల్ మార్కెట్ పరిమాణం ఇంకా పెరగాల్సి ఉందని, ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్ రిటైల్ రంగం చాలా వెనకబడి ఉంది. ఫ్యాషన్, హోమ్‌వేర్, డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ వంటి రిటైలర్ల డిమాండ్‌ను బట్టి షాపింగ్ మాల్స్‌లో లీజు లావాదేవాలు జరుగుతుంటాయి. ఈ యేడాది ముగింపు నాటికి దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాలలో రిటైల్ లీజులు 17-28 శాతం మేర పెరిగి 55-60 లక్షల చదరపు అడుగులకు చేరుతుందని అంచనా వేసింది. 2019లో అత్యధికంగా 68 లక్షల చదరపు అడుగుల లీజు లావాదేవీలు జరిగాయి. 2021లో 39 లక్షలు, 2022లో 47 లక్షల చదరపు అడుగుల రిటైల్ లీజు కార్యకలాపాలు పూర్తయ్యాయి. డిమాండ్ ఉన్న ప్రాంతాలలో నిర్మాణం పూర్తికాక ముందే లీజులు జరుగుతున్నాయి. గత యేడాది డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండడంతో పూర్తయ్యే దశకు చేరినా లీజు లావాదేవీలు ఆశించిన స్థాయిలో జరగలేదు. అయితే ఈయేడాది కొంత సానుకూల వాతావరణం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ యేడాది జనవరి నుంచి జూన్ వరకు నగరంలో 2.5 లక్షల చదరపు అడుగుల రిటైల్ స్థల లీజు లావాదేవీలు జరిగాయి.

## ఫండ్స్ నామినీ ఎంపికపై సెబి కొత్త రూల్స్

**ముంబై, అక్టోబరు 1:** ఈ మధ్య కాలంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య అంతకంతకు పెరుగుతూ వస్తోంది. అయితే ఇన్వెస్టర్ల సంపద వారి తదనంతరం ఎవరికి చెందాలో నిర్ణయించుకునేందుకు నామినీని ఎంచుకోవడాన్ని సెబి తప్పనిసరి చేసింది. ఈ గడువు సెప్టెంబరు నెలాఖరుతో ముగియనుండగా, తాజాగా మరో ప్రకటన చేసింది. పెట్టుబడిదారుల ప్రయోజనాలను రక్షించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నర మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి, నామినీ ఎడిషన్‌పై మరోసారి స్పందించింది. గడువు తేదీ



తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయకపోతే ఫోలియోలను స్తంభింప చేస్తామని కూడా హెచ్చరించింది. అంతటితో ఆగని సెబి, పెట్టుబడిదారులను అప్రమత్తం చేసేందుకు 15 రోజులకు ఒకసారి రిమైందర్ మెయిల్స్, మెసేజ్‌లు పంపించాలని అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలను కోరింది. తద్వారా ఈ నామినేషన్ ఎంపిక ప్రక్రియను పూర్తిగా విజయవంతం చేయాలని భావిస్తోంది. అందుకే తమపరిధిలోని ఇన్వెస్టర్స్, నామినీ ఎంపిక పూర్తి చేయడం లేదా వైదొలగడం తప్పనిసరి చేసేలా ఎఎంసిల పై ఒత్తిడి తీసుకొస్తోంది. ఇందుకుగాను నామినీని యాడ్ చేయడం తప్పనిసరి చేసింది. ఇదే సమయంలో నామినీ ఎంపిక నుంచి వైదొలగడానికీ అవకాశం కల్పించింది. అయితే గడువు లోగా నామినీని ఎంచుకోలేని వారికి మరో అవకాశం కల్పించింది. ఈ యేడాది చివరిలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ నిర్ణయం వల్ల మరింత మంది లబ్ధి పొందుతారని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. తమ కుటుంబీకులు పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని వారి అనంతరం చట్టబద్ధ వారసులకు ఆ మొత్తం అందే విధంగా సెబి గతంలోనే చర్యలు మొదలుపెట్టింది.

## ఐపిఒకు జునిపర్ హోటల్స్

**ముంబై, అక్టోబరు 1:** లగ్జరీ హోటల్స్ డెవలప్‌మెంట్ కంపెనీ జునిపర్ హోటల్స్ స్టాక్ మార్కెట్లో లిస్టింగ్‌కు సిద్ధమవుతోంది. ఐపిఒను ప్రారంభించేందుకు కంపెనీ స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి డ్రాఫ్ట్ పేపర్‌ను దాఖలు చేసింది. జునిపర్ హోటల్స్ సరాఫ్ హోటల్స్, జునిపర్ ఇన్వెస్ట్‌మెంట్స్, హయత్ హోటల్స్ కార్పొరేషన్ యాజమాన్యంలో ఉంది. జునిపర్ హోటల్స్ రూ.10 ముఖ విలువతో తాజా ఈక్విటీని జారీ చేయనుంది. ఈ కంపెనీ ఐపిఒ ద్వారా రూ.1800కోట్లు సమీకరించనుంది. ఈ ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ ఉండదు. అంటే ప్రమోటర్లు లేదా పెట్టుబడిదారులు తమ వాటాను విక్రయించరు. ఐపిఒలో సంస్థాగత పెట్టుబడి దారులకు 75శాతం, సంస్థాగత పెట్టుబడి దారులకు 15శాతం, రిటైల్ పెట్టుబడి దారులకు 15 శాతం ఈక్విటీ జారీ చేయనున్నారు. డ్రాఫ్ట్ పేపర్ ప్రకారం, ఐపిఒ ద్వారా సేకరించిన మొత్తంలో, కంపెనీ 1500 కోట్ల రూపాయలతో రుణాన్ని తిరిగి చెల్లించనున్నారు. మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగి



స్తుంది. కంపెనీ వ్యవస్థాపకులు అరుణ్ కుమార్ సరాఫ్ జునిపెర్ హోటల్స్ చైర్మన్, ఎండి, వరుణ్ సరాఫ్ ఉన్నారు. భారత దేశంలో హయత్ వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టిన ఏకైక హోటల్ డెవలప్‌మెంట్ కంపెనీ జునిపర్ హోటల్స్ ఉంది. సరాఫ్ గ్రూప్, హయత్ నాలుగు దశాబ్దాల భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. 1982లో రాజధాని న్యూఢిల్లీలో తొలి హయత్ హోటల్ ప్రారంభమైంది. కంపెనీ భారత్, నేపాల్‌లో 12 హోటళ్లను అభివృద్ధి చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం రూ.827.8 కోట్లు కాగా, 2021-22లో రూ.188 కోట్లతో పోలిస్తే కంపెనీ నష్టం రూ.1.2 కోట్లకు తగ్గింది. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిఎల్ఎస్ఎ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్ ఐపిఒ యొక్క బుక్ రన్నింగ్ లీడర్ మేనేజర్లుగా ఉన్నాయి.

## అదానీలో అబుదాబి కంపెనీ ఐహెచ్‌సి వాటా విక్రయం

**ముంబై, అక్టోబరు 1:** అదానీ గ్రూప్ కంపెనీల్లో భారీగా పెట్టు బడులు పెట్టిన 18 నెలల్లోనే అబుదాబికి చెందిన ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ పిజెఎస్‌సి (ఐహెచ్‌సి) భారీ నష్టాలకు విక్రయించనుంది. ఈ సంస్థ 18 నెలల క్రితం మూడు అదానీ గ్రూప్ కంపెనీల్లో 15,400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టింది. ఇందులో అదానీ గ్రీన్ ఎనర్జీలో 3,850 కోట్ల రూపాయలు, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్‌లో 3,850 కోట్ల రూపాయలు, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో 7,700 కోట్ల రూపాయలు చొప్పున ఇన్వెస్ట్ చేసింది. ఇప్పుడు అదానీ గ్రీన్‌లో తనకున్న 1.26 శాతం వాటా, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 1.41 శాతం వాటాను విక్రయించనున్నట్లు అబుదాబి సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్‌కు సమాచారం ఇచ్చింది. ఈ రెండు కంపెనీల్లో తనకున్న పెట్టుబడులను విక్రయించేందుకు వ్యూహాత్మక కొనుగోలుదారుతో ఒప్పందానికి వచ్చినట్లు తెలిపింది. ఎంత విలువకు విక్రయించేదీ వెల్లడించలేదు. కాకపోతే ఐహెచ్‌సి ఇన్వెస్ట్ చేసిన దానితో పోలిస్తే, ఈ రెండు కంపెనీలు చాలా తక్కువలో ట్రేడ్ అవుతున్నాయి. దీంతో భారీ నష్టాలకే విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

# వాణిజ్యం

## చైనా పారిశ్రామిక కార్యకలాపాలు భేష

**బీజింగ్, అక్టోబరు 1:** ఇటీవల కాలంలో చైనా ఆర్థిక వ్యవస్థ ఆటుపోట్లను ఎదుర్కొంటోంది. కరోనా ఆంక్షలు, రియల్ ఎస్టేట్ రంగం పడిపోవడం వంటి కారణాల వల్ల ఆ దేశ పారిశ్రామిక ఉత్పత్తి భారీగా పడిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి అక్కడి ప్రభుత్వం కీలక చర్యలు కూడా మొదలు పెట్టింది. గత కొద్ది నెలలుగా తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా చైనా పారిశ్రామిక కార్యకలాపాలు కొంత మేరకు పుంజుకున్నాయి. గత ఆరు నెలల నుంచి సెప్టెంబరు నాటికి చైనా పారిశ్రామిక కార్యకలాపాలు మొదటిసారిగా పెరిగినట్లు నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ నివేదిక పేర్కొంది. ఆ దేశ ఉత్పత్తుల కొనుగోలు సూచిక (పిఎంఐ) సెప్టెంబరులో 49.7 నుంచి 50.2కి పెరిగింది. సేవా రంగ కార్యకలాపాలు, నాన్-మాన్యుఫ్యాక్చరింగ్ పిఎంఐ ఆగస్టులో 51.0 ఉండగా, అది ఇప్పుడు 51.7కు చేరుకుంది. తయారీ, తయారీయేతర కార్యకలాపాల మిశ్రమ పిఎంఐ 51.3 నుంచి సెప్టెంబరు 52.0 పెరిగినట్లు నివేదిక పేర్కొంది. రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ప్రభుత్వం సడలింపులు ఇవ్వడం ద్వారా చైనా ఆర్థిక వ్యవస్థ కొంతవరకు గాడినపడ్డట్టు కనిపిస్తుంది. రుణ రేట్లను తగ్గించడంతో సహా వృద్ధిని పెంచడానికి తీసుకుంటున్న చర్యలు క్రమంగా ఫలిస్తున్నాయి. అయితే చైనా ఆర్థిక వ్యవస్థ ఈ యేడాది ప్రభుత్వ వార్షిక వృద్ధి లక్ష్యమైన 5 శాతానికి చేరుకోవడానికి మరింత విధాన మద్దతు అవసరమని విశ్లేషకులు అంటున్నారు.

## అధిక పెన్షన్‌కు గడువు పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** భవిష్యత్ ఆర్థిక అవసరాల గురించి ఆలోచించే ధోరణి ఈ మధ్య ఉద్యోగుల్లో విపరీతంగా పెరుగుతోంది. వచ్చిన జీతాన్ని వెంటనే ఖర్చు చేసే అలవాటు నుంచి క్రమంగా పొదుపు, పెట్టుబడి వంటి పలు మార్గాల అన్వేషణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా వారిని ప్రోత్సహించేందుకు పలు పథకాలను అమలు చేస్తోంది. నిబంధనలు ప్రకారం ప్రావిడెంట్ ఫండ్ కింద నమోదైన ఉద్యోగుల వేతనాల్లో కొంత మొత్తం ఇపిఎఫ్ కింద కోత విధించబడుతుంది. ఇందుకు అదనంగా అంతే మొత్తాన్ని యజమాని సైతం పే చేయాల్సి ఉంది. ఈ టోటల్ అమౌంట్‌లో కొంత భాగం సేవింగ్స్ కాగా మరికొంత పెన్షన్ కింద నెల నెలా జమ అవుతుంది. ఉద్యోగికి 60 యేళ్లు వచ్చినప్పటి నుంచి వారికి ఈ పింఛను బెనిఫిట్ లభిస్తుంది. కావాలంటే ఈ పింఛను అమౌంట్ మొత్తాన్ని పెంచుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అధిక పెన్షన్ కోసం యజమానులు తమ ఉద్యోగుల వివరాలను అప్ లోడ్ చేయడానికి గడువును ఇపిఎఫ్ఒ తాజాగా పెంచింది. డిసెంబరు 31 వరకు మరో అవకాశం ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఎంప్లాయర్స్, ఎంప్లాయర్స్ అసోసియేషన్ల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు గుడవు పొడిగించినట్లు కార్మిక శాఖ తెలిపింది. సెప్టెంబరు 29 నాటికి అధిక పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న 5.52 లక్షల అప్లికేషన్స్ యజమానుల వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు లేబర్ మినిస్ట్రీ వెల్లడించింది. అందుకే మరో 3 నెలల సమయం ఇచ్చినట్లు చెప్పింది. ఇలా గడువు తేదీని పొడిగించడం ఇప్పటి వరకు మూడోసారి కావడం విశేషం.




## 64% పెరిగిన ఆఫీస్ స్పేస్ లీజింగ్!

**బెంగళూరు, అక్టోబరు 1:** ఈ యేడాది మొదటి తొమ్మిది నెలల కాలంలో దేశంలోని ప్రధాన ఆరు నగరాల్లో ఆఫీస్ స్పేస్ గిరాకీ క్షీణించింది. జనవరి-సెప్టెంబరు మధ్య కాలంలో ఆఫీస్ స్పేస్ డిమాండ్ 3.8 కోట్ల చదరపు అడుగులుగా నమోదైంది. ఇది గతేడాది తొమ్మిది నెలల్లో ఉన్న 3.98 కోట్ల చదరపు అడుగుల కంటే 4.5శాతం తక్కువని రియల్ ఎస్టేట్‌కన్సల్టెన్సీ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. మొత్తం ఆఫీస్‌స్పేస్ విభాగంలో దాదాపు సగం వాటాతో బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సిఆర్ అధిక వాటాను కలిగి ఉన్నాయి. త్రైమాసిక పరంగా జులై-సెప్టెంబరు మధ్య ఆరునగరాల్లో ఆఫీస్ స్పేస్ కార్యకలాపాలు 1.32 కోట్ల చదరపు అడుగులుగా నమోదయ్యాయి. ఇది గతేడాది కంటే 2శాతం ఎక్కువ. టెక్ ఆధారిత దక్షిణాది నగరాలు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో సెప్టెంబరు వరకు 57 శాతం ఆఫీస్ స్పేస్ డిమాండ్ ఉంది. వాటిలో చెన్నై స్థిరంగా ఉన్నప్పటికీ, హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ 64శాతం పుంజుకోవడం విశేషం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.